# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 22, మే 2023 | 16 పేజీలు


## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



2లో...

# మూగ జీవాలు భద్రం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఉదయం 8 గంటలు అయ్యిందంటే భానుడు భగభగ మండుతున్నాడు. పశువులు వడదెబ్బ భారీన పడే అవకాశమున్నది. ఉష్ణోగ్రత ఎక్కువైతే పశువులకు మెదడులోని హైపోథాలమస్ అనే భాగం స్వేదగ్రంథుల మీద పర్యవేక్షణ కోల్పోతుంది. దీంతో అవి చెమటను అధికంగా ఉత్పత్తి చేస్తాయి. చెమట ద్వారా శరీరంలో దాతువులు కోల్పోయి జీవక్రియ దెబ్బతింటుంది. శరీర ఉష్ణోగ్రత పెరిగి శ్వాస, గుండె, నాడీ మండలం, మూత్రపిండాల విధులు తగ్గిపోయి పశువుల ఆరోగ్యం విషమంగా మారి మృతి చెందుతాయి. రైతులు ఎప్పటికప్పుడు పశువులకు ఎలాంటి అపాయం కలుగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు. జాగ్రత్తలు పాటించడంతో పాటు నిత్యం ఉదయం, సాయంత్రం రెండు సార్లు నీటిలో శుభ్రం చేయాలి.

2లో..

- వడదెబ్బ భారీన పడకుండా చర్యలు తీసుకోవాలి
- పశువులను ఉదయం సాయంత్రం నీటితో శుభ్రం చేయాలి
- పశువులకు నీడ వసతి కల్పించాలి
- నిర్లక్ష్యం చేస్తే మృత్యువాత పడే అవకాశం

# కరీంనగర్‌లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తాం



2లో...

**31 ఆలయ నిర్మాణానికి భూమి పూజ**

**ఆలయం మొత్తం రాతి కట్టడంతో ఉంటుంది**

**మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్ ప్రభాతవార్త: కరీంనగర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల అంకుర్పాణకు వడివడిగా అడుగులు పడుతున్నాయనీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈనెల 31వ తేదీన ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేసినప్పటికీ, సోమవారం భూకర్షణం కార్యక్రమంతో ఆలయ నిర్మాణ పనులకు అంకుర్పాణ చేయనున్నారు. ఆలయ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంపై టిటిడి క్షేత్ర ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, ఇతర టిటిడి అధికారులతో కరీంనగర్‌లో బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. రైతులు నకిలీ విత్తన ముఠాల భారీన పడకుండా చూడాల్సిన అవసరం ఉంది అన్నారు. నకిలీ విత్తనాలు, మద్యం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర హోంమంత్రి, డిజిపి ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రాష్ట్ర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి, కఠినంగా వ్యవహరిస్తున్నారు.

- టాస్క్‌ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు
- అనుమానం వచ్చిన విత్తనాలపై పరీక్షలు
- సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు




# మూగ జీవాలు భద్రం

మొదటి పేజీ తురువాయి..

**వడదెబ్బ లక్షణాలు.. వడదెబ్బకు గురైన పశువు నీరసించి పోతుంది**

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..: గతంతో పోలీస్తే ఈ ఏడాది ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ మించి నమోదయ్యే అవకాశముంది.అధిక ఉష్ణోగ్రత వేడిగాలులు వీచడం వల్ల ఉష్ణపాతానికి గురై పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురై వడదెబ్బ తగిలే అవకాశముంది.ఆవులతో పోలిస్తే గేదెలు ఎక్కువ ఉష్ణతాపానికి గురవుతుంటాయి.గేదెలు నల్లగా ఉన్న కారణంగా నలుపు రంగు వేడిని ఎక్కువగా గ్రహించడంతో ఈ ప్రభావం ఉంటుంది.ఎండ తీవ్రత నుంచి పశువులను రక్షించడానికి గృహ వసతిని కల్పించాలి.ఉష్ణోగ్రత 100 డిగ్రీలకు పైనే ఉంటుంది.శ్వాసక్రియ ఎక్కువ ఉండి నడిచేటప్పుడు ఇబ్బంది పడడంతో పాటు చర్మం పొడిబారుతుంది.అంతేకాదు నడుస్తూనే కిందపడి స్పృహ కోల్పోయే అవకాశాలు ఉన్నాయి.

**చేయాల్సిన చికిత్సలు..:** వడదెబ్బకు గురైన పశువును గుర్తించిన వెంటనే నీడ ప్రదేశానికి తరలించి,చల్లని నీటితో పశువు ముఖాన్ని కడగాలి.ఆ తర్వాత ఐస్‌ను ఓ క్లాత్‌తో చుట్టి,పశువు నుదుటిపై చుట్టాలని డాక్టర్లు చెబుతున్నారు.వెంటనే వైద్యులను సంప్రదించి సెలైన్ ఎక్కించాలి.పశువు కోలుకునే వరకు కేవలం చాప్కట్ చేసిన పచ్చిగడ్డిని మాత్రమే అందించాలి.మినరల్ మిక్షర్,ఉప్పు కలిపిన ద్రావణాన్ని ఇవ్వాలి.షెడ్లో గాలి,వెలుగు ప్రసరించేలా పాలక ఎత్తు సుమారుగా 12 అడుగులు ఉండాలి.షెడ్డుకు ఇరువైపులా ఉండే పక్క గోడలను పూర్తిగా కట్టకుండా 4 నుంచి 6 అడుగుల ఎత్తు వరకు నిర్మించాలి.నీడ కోసం చెట్లను పెంచాలి.వీలైతే షెడ్లో షవర్స్,స్ప్రింక్లర్లను అమర్చి,నీటి తుంపరలు పశువుల శరీరంపై పడేలా చేయాలి.షెడ్డు కిరువైపులా పరదాలు,గోనె సంచులను కట్టి నీటితో తడపాలి.షెడ్డు పైకప్పు రేకులతో ఉంటే 8-10 సెంమీ మందంతో షెడ్డుపై గడ్డిని పరిచి రోజుకు మూడుసార్లు నీటితో తడపాలి.

మేత విషయంలో..: పశువులను ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు మాత్రమే మేత కోసం బయట తిప్పాలి.వేసవిలో జీర్ణక్రియ తగ్గుతుంది.దీంతో గంజి,జావా తదితర పదార్థాలను ఇస్తే ఉత్తమం.మేతను చిన్న ముక్కలుగా కత్తిరించి మేపాలి.వరిగడ్డిని జనుముతో కలిపి మేపవచ్చు.ఉదయం పచ్చిగడ్డి,సాయంత్రం ఎండుగడ్డిని ఇవ్వాలి.



**సరైన జాగ్రత్తలు పాటించాలి..:**
**డా.గోపాలకృష్ణమూర్తి,జగిత్యాల జిల్లా పశువైద్యాధికారి**

వేసవి కాలంలో పశువులు ఎండల తీవ్రతకు తట్టుకోవు.వడదెబ్బకు గురై మృత్యువాత పడే అవకాశమున్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం బయటకు వదలాలి. పశువులకు మధ్యాహ్నం వేళలో నీటిని అందుబాటులో ఉంచాలి. వైద్యాధికారుల సలహాలు,సూచనలు పాటించాలి.

# ధాన్యం అమ్మకంలో పడుతున్న అవస్థలపై కలెక్టర్‌కు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ధాన్యం అమ్మకంలో రైతులు పడుతున్న ఇబ్బందులకు జిల్లా కలెక్టర్ యాసి మ్రన్ బాషాకు వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి ధాన్యం పండించి అమ్మకానికి తీసుకువస్తే తాలు, తప్ప, పేరుతో కటింగ్, క్వింటాల్‌కు మూడు నుండి ఐదు కిలోల అధిక తూకం, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. అకాల వర్షాలకు వరదదాటికి వడ్లు కొట్టుకపోయి నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రతిపాదికన ఆదుకోవాలన్నారు. రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినతి చేసినట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గజ్జెల స్వామి ఉన్నారు.



# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

మొదటి పేజీ తురువాయి..

వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో ఇదే అదునుగా నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు, వారిని అరికట్టడంలో భాగంగా వ్యవసాయ శాఖ, ఇంటెలిజెన్స్ సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమీషనరేట్ టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు రైతులను మోసం చేసి, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై నిఘా ఏర్పాటు చేసి, సమాచారం సేకరించి, వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో గల విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. లైసెన్స్‌లు లేకుండా వ్యాపారం చేసే వారిపై నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. నకిలీ విత్తనాలు, మద్యం ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేశారు. అక్రమంగా తరలిస్తున్న మద్యంను అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖ, రైల్వే శాఖ సంయుక్తంగా, సమన్వయంతో జిల్లా సరిహద్దుల్లో నిఘా పెంచింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని



ఉపయోగించి అక్రమ రవాణాజరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి సిసి కెమరాలను ఏర్పాటు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు మద్యం అక్రమ రవాణాను నిరోధించేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేసింది. రామగుండం కమీషనరేట్ పరిధిలో 2021 నుంచి ఇప్పనటి వరకు పట్టుకున్న నకిలీ విత్తనాలు, నమోదైన కేసుల వివరాలను రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. 2021 సంవత్సరంలో 158 మందిపై 65 కేసులు నమోదు చేసి, 5,083.47 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ 95,92,141 రూపాయలుంటుందని తెలిపారు. 2022లో 17 మందిపై 13 కేసులు నమోదు చేసి, 1,483 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ 26,20,000 రూపాయలుంటుందని తెలిపారు. 2023లో ఇప్పటి వరకు 9 మందిపై రెండు కేసులు పెట్టి, 1,310కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ 26,20,000 రూపాయలుంటుందని తెలిపారు. అదూవిధంగా ఇప్పటి వరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల రవాణా, వ్యాపారం చేసే 18 మందిపై పిడి యాక్ట్ నమోదు చేసినట్లు తెలిపారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మొదటి పేజీ తురువాయి..



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకోవడంతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ ఆవరణలో సందడి నెలకొంది.

# కరీంనగర్‌లో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తాం


మొదటి పేజీ తురువాయి..

అనంతరం వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కరీంనగర్ శ్రీవారి ఆలయాన్ని సంవత్స రంన్నరలోగా గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. నేడు భూకర్షణం కార్యక్రమంలో ఆలయ నిర్మాణ పనులకు అంకురార్పణ చేస్తామని, ఈనెల 31వ తేదీన ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, అదే రోజు సాయంత్రం శ్రీవారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనన్నారు. ఈ పవిత్ర కార్యంలో నగరవాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఆధ్యాత్మిక కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో చూడొద్దన్నారు. ఆలయ నిర్మాణ పనుల ప్రారంభోత్స వానికి అందరూ ఆహ్వానితులేనని, పార్టీలకతీతంగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, పొన్నం ప్రభాకర్‌లను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఆలయం మొత్తం రాతి కట్టడంతో ఉంటుందని, ఈ రాయిని తమిళనాడు నుంచి తీసుకువస్తామన్నారు.

**కలియుగంలో భక్తులను రక్షించేందుకే తిరుమలలో శ్రీవారు వెలిశారు:** ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ.. కలియుగంలో భక్తులను రిక్షించేందుకు శ్రీవారు తిరుమలలో వెలిశారన్నారు. స్వామి వారి అనుగ్రహం ఉండటం వల్లే కరీంనగర్‌లో ఆలయ నిర్మాణ పనులు మొదలయ్యాయాన్నరు. తిరుమల తిరుపతి క్షేత్రంలో స్వామి వారికి ఎలాంటి కైంకర్యాలైతే చేపడుతారో అలాంటి సేవలను కరీంనగర్ శ్రీవారి ఆలయంలో చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, ఆగమశాస్త్ర నిపుణులు మోహనరంగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహమూర్తి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కార్టూనిస్ట్ శంకర్‌కు తృతీయ బహుమతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:** తొలివెలుగు వ్యంగ్య చిత్రకారుడు తెలిశెట్టి రామారావు జయంతిని పురస్కరించుకొని తెలుగు కార్టూనిస్టుల దినోత్స వం సందర్భంగా "హాస్యానందం" మాసపత్రిక నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్టూన్‌స పోటీ-2023లో మండలంలోని వెంకటాపూర్‌కు చెందిన ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు ద్యావన్‌పల్లి శంకర్ గీసిన కార్టూన్‌కు తృతీయ బహుమతి లభించింది. రెండు రాష్ట్రాల నుండి వచ్చిన 4వందల కార్టూన్ల నుండి ఎంపిక చేసిన టాప్ 5కార్టూన్లలో శంకర్ గీచిన కార్టూన్‌కు మూడవ బహుమతి లభించడం విశేషం. ఈ బహుమతిని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కెవి.రమణాచారి, ప్రముఖ హాస్యనటుడు రచయిత ఎల్‌బి.శ్రీరామ్ చేతుల మీదుగా అందుకున్నారు.






# ఓసిపి I కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

## - సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ నేతల డిమాండ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఓసిపి 1లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రాజెక్ట్ ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్‌లో నాయకులు మాట్లాడారు. ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో మొదటి షిఫ్ట్ ఒంటి గంట వరకు, రెండో షిఫ్ట్ నాలుగు గంటల నుంచి మొదలు చేయాలని, పార్కింగ్ యార్డుల్లో, రెస్ట్ షెల్టర్ల వద్ద పని చేయని ఎసిలకు మరమ్మత్తులు చేయాలని, అదేవిధంగా రెస్ట్ షెల్టర్లలో కూలర్లలో నీటిని పోయించాలని, ఓసిపి 1 చెక్ పోస్ట్ వద్ద రోడ్డు మొత్తం చెడిపోయిందని, వెంటనే మరమ్మత్తులు చేయించాలని, వర్క్‌షాప్ నుంచి క్వారీకి వెళ్లడానికి 8 నుంచి 9 కిలోమీటర్ల దూరం వస్తుందని, దీని వల్ల కార్మికులు టైంకు రిపోర్టు చేయలేకపోతున్నారని, స్పేర్స్ కోసం కూడా చాలా టైం వేస్ట్ అవుతుందని, వీలైనంత వరకు దారిని తరలించరాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.



అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో గడ్డం తిరుపతి యాదవ్, కోట రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, మురళీ, వెంకటేష్, సలీం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# మడ్డి లచ్చవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా సిపిఐ నాయకులు


ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వన్ డివిజన్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లయ్య మాతృమూర్తి మడ్డి లచ్చవ్వ పెద్దకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి గోష్క మోహన్, గోదావరిఖని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు మద్దెల దినేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రాజమౌళి, మండల కార్యదర్శి కోవడం స్వామి, మండల సహాయ కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శులు సూత్రాల స్వామి, సమ్మెట నాగేందర్, రంగు శంకర్, పల్లె గట్టయ్య, ఇతర సిపిఐ నాయకులు పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చింతపంటి లక్ష్మి యాదయ్య కుమార్తె సంగీత వివాహం జరగగా కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు, కరీంనగర్ 3వ వార్డు కార్పొరేటర్, న్యాయవాది కంసాల శ్రీనివాస్ హాజరై నూతన వధూవరులను సంగీత - తరుణ్ కుమార్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల బిఆర్ఎస్ నాయకులు జనగాం శేఖర్, కొక్కుల నాగభూషణం, మంద తిరుపతి, అగంతం వంశీధర్ పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నతమైన వ్యక్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, జిల్లా మత్స్యశాఖ మాజీ చైర్మన్ పింగిళి రాకేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సుంకరి రమేష్, జిల్లా ఎన్ఎస్‌యుఐ జనరల్ సెక్రటరీ ఎండి. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల మధ్య ఘనంగా పెళ్ళి రోజు వేడుకలు

## -- శారద శంకర్ లను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట, ప్రభాత వార్త:




గోదావరిఖని పోతన కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడు బోచ్చు శారద శంకర్ ల పెళ్ళి రోజును జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి 50 కిలోల బియ్యాన్ని అనాధ పిల్లలకు అందజేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ... ఎస్సీ సామాజిక వర్గంలో పుట్టి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రిజర్వేషన్‌తో చదువుకుని సింగరేణి ఉద్యోగం సంపాదించి అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా పే బ్యాక్ టు ద సొసైటి లో భాగంగా ఏ జాతులలో పుట్టి ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందారో తమ జాతి ప్రజలకు తిరిగి పే బ్యాక్ చేయాలని పిలుపునిచ్చారు. ఆనాధాశ్రమంలో ఉన్న పిల్లలకు, అన్నం దొరకక ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు అక్కున చేర్చుకుని అదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాధశ్రమం నిర్వాహకులు గోపరాజు వీరస్వామి, అంబాల రాజు, గంగారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో . రాజీవ్ గాంధీ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఐఎన్‌టియుసి నాయకులు ధర్మపురి, సదానందంలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గుండేటి శ్రీనివాస్, జనగామ రాజేశం, తిప్పారపు రాజు, దేవేంద్ర చారి, కోటి, జన్ను మహేష్, సోమేష్, యాకుబ్ పాషా, చారి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

# దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ సేవలు అమోఘం

## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త.



దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలు అమోఘమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అనేక సేవలందించారని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, సీనియర్ నాయకులు గాదం శ్రీనివాస్, చొప్పరి సంపత్, నిమ్మతి ఆశాలు, చొప్పరి అంజయ్య, అనుము గోపి, దాసరి చంద్రమౌళి, ఆకోజు అశోక్, కోల విజయ్, బత్తుల గట్టయ్య తదితరులున్నారు.

# నిరుపేద యువతీ వివాహానికి ఆర్థిక సహాయం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన కలవేన రాయగట్టు రుక్కమ్మల కూతురు సునీత వివాహానికి ముత్తారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి 10,016 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు ఆదివారం వివాహం సందర్భంగా మాజీ సర్పంచ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒడ్నాల రాజు చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, సర్పంచ్ పర్స లక్ష్మి, నాయకులు బుర్రి వెంకటేష్, నరెడ్ల దేవేందర్, కలవేన తిరుపతి ఉన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలను అందజేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



చీఫ్ మినిస్టర్ కప్ 2023 జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన జూలపల్లి క్రీడాకారులకు జెర్సీలు షాట్లను అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి క్రీడాకారులకు జెర్సీలు షాట్లను అందించారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని బొద్దుల లక్ష్మణ్ యువతకు సూచించారు. కేసీఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు,టిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ నాయకులు సాయినాథ్, శ్రీనివాస్, బొల్లంతయ్య, వేల్పుల గట్టయ్య, స్వామి, రాయని శ్రీనివాస్, రాజయ్య, ప్రేమ్‌కుమార్, వెంకటేష్, రాకేష్‌లు పాల్గొన్నారు.

# విప్లవాత్మక సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధీ

**కోరుట్ల, ప్రభాతవార్త**

భావి భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ విప్లవాత్మక సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధీయని కొనియాడారు. అతి పిన్న వయసులో భారత ప్రధాని పదవి చేపట్టిన మహానీయులు రాజీవ్‌గాంధీయన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన నాయకులు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రంగంలో వారి కృషి అభినందనీయమన్నారు. తనదైన శైలిలో అన్ని రంగాల్లో అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధీయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాదర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ ్యక్షుడు పెరుమాండ్ల



సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నయీం, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు జాగిలం భాస్కర్, మహ్మద్ నసీర్‌లు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశ ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో సేవలందించారన్నారు. దేశానికి ఐటీ రంగాన్ని తీసుకువస్తే ఆ రంగాన్ని వాడుకొనిబీజేపీ గెలిచి గాంధీ కుటుంబాన్ని ఎన్నో ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలా ధ్యక్షుడు కాయితి నాగరాజు, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఉప సర్పంచ్ మండలోజి నరేష్‌చారి, ఎన్ఎస్‌యూఐ మండల ఉపాధ్యక్షుడు దొమ్మతి అర్జున్‌గౌడ్, రిక్కల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహ కూడలిలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళబాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ కుటుంబ సభ్యులు దేశం కోసం చేసిన సేవలు ఎనలేనివని, అఖండ భారతావనికి వారి కుటుంబ చేసిన త్యాగాలు మరువలేనివని, దేశ అభివృద్ధికి వారు చేసిన సంస్కరణలు, కృషి ఎంతో గొప్పదని అన్నారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి చర్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి



పెద్దిగారి శ్రీనివాస్, కొప్పు రమేష , సనియర్ నాయకులు వేల్మల రాంరెడ్డి, వేముల సత్యం గౌడ్, దీటి నర్సింలు, వుచ్చిడి బాల్ రెడ్డి, ఆగుల్ల రాజేశం, మామిళ్ల ఆంజనేయులు, గోవర్ధన్ నాయక్, సారుగు రాకేష్, మిరుదొడ్డి భాను, ముక్క నర్సయ్య, మచ్చ కొండయ్య, గన్నె భాను తదితరులున్నారు.

## చందుర్తిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు...

**చందుర్తి, ప్రభాతవార్త :**


భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం కుమార్ మాట్లాడుతూ ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి



టీవీ, టెలివిజన్, కంప్యూటర్ లాంటి ఆధునీకరణను మనదేశానికి పరిచయం చేసి ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిపిన మాజీ భారత ప్రధాని రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడని ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. దేశంకోసం గాంధీ కుటుంబం చేసిన ప్రాణ త్యాగాలు ప్రతి ఒక్క భారతీయుడు మననం చేసుకొని వారి కుటుంబానికి అండగా నిలబడాలని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్యం, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, డబ్బెటి వెంకన్న, దేవుడు మల్లేశం, పోతరాజు రవి, సంతపూరి బాల్‌రెడ్డి, నలుమాసు రవీందర్‌రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన మార్త గౌరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 24,500 చెక్కును ఆదివారం సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం ఆర్థికసాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, సిరికొండ మల్లయ్య, నాయకులు మార్త గంగాధర్, లింగాల రాజయ్య, మర్రి మల్లేశం, మర్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిట్టల భూమేష్ జన్మదిన వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, బార్ అసిసోయేషన్ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల భూమేష జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువత కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల కిషన్, రాజ్ కుమార్, అట్టపల్లి జనార్ధన్, నల్లపు దివాకర్, నల్లపు ప్రభాకర్, కాపిల్ల శంకర్, గాలిపల్లి వెంకటేష్, కోటి అనిల్, నందగిరి నరేష్, బోయిని వెంకటేష్, భూమ్రాజ్, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.




## ఒకే గూటికి చేరిన మహాత్మ విద్యార్థులు


**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త**



పట్టణంలోని మహాత్మ ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గల ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర వ్ర విద్యార్థులు 23ఏళ్ల తర్వాత ఒక్కగూటి చేరి చిన్ననాటి కాలంలో చేసిన మధురస్మతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఒకరి బాధలను, కష్టాలను పంచుకొని ఒకరికొకరు అండగా ఉంటామని హామి ఇచ్చుకున్నారు. ఎస్సెస్సీలో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు భాస్కర్, రవి, చాంద్, విజయ్‌కుమార్, లక్ష్మీ, రమేష్, మనోహర్, బాజోజి శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించి, వారి ధీవెలను పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


**కోరుట్ల, ప్రభాతవార్త**



విశ్వబ్రాహ్మణులకు రాష్ట్రం రూ. లక్ష అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ నివాసంలో ఆయన చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. సచివాలయంకు వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ధన్యావాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు లక్కాకుల సద్గురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులు చేసే వ్యక్తులకు రూ. లక్షను ఆర్థిక సహాయంగా అందజేస్తామని తెలపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మండ్లు, లక్ష్మణ్, భాస్కర్‌చారి, వినయ్, జలేందర్, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎపి రాష్ట్ర అధ్యక్షున్ని సత్కరించి ఆకుల స్వామి వివేక్ పటేల్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ రిటైర్డు ఐఎఎస్ అధికారిని గుంటూర్‌లోని మంగళగిరిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిసి సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యూత్ కన్వీనర్ ఆకుల స్వామివివేక్ పటేల్ శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలను బిఆర్ఎస్ పార్టీ ఆకాంక్షించారు.

# జగిత్యాల వార్త

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం గొల్లపల్లి మండలంలో పలు కుటుంబాలను బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి వివేక్ వెంకట స్వామి పరామర్శించారు.గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల ప్రభాకర్ కుమారుడు రంజిత్ వరి నూర్పిడి యంత్రంలో చిక్కుకొని మరణించగా వారి కుటుంబాన్ని,అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలోని పార్టీ సీనియర్ కార్యకర్త ఎనగందుల తిరుపతి సతీమణి గత ఆరు రోజుల క్రితం క్యాన్సర్‌తో మరణించగా వీరి ఇరువురి కుటుంబాలను వివేక్ వెంకటస్వామి పరామర్శించి వారిని ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఒరగంటి చంద్రశేఖర్,దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బరిగెల భూమయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్,బిజెవైఎం మాజీ అధ్యక్షులు కొక్కు లక్ష్మణ్,గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చాడ నాగరాజు,కొంద్ర మల్లారెడ్డి,వనపర్తి రాజేందర్,సిద్దు జక్కుల రాము,మిల్కూరి నరసయ్య సిలువేరి తిరుపతి పాల్గొన్నారు.

## గోశాలకు గడ్డివాము పంపించిన గొల్లపల్లి 1వ వార్డు మెంబర్ అనూష-సతీష్

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన 1వ వార్డు సభ్యులు సందవేని అనూష-సతీష్ వేములవాడ రాజన్న ఆలయంలో గోవులకి సరిపడ ఆహారం (గడ్డి ) లేదని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని తనకున్న పొలంలో స్వయంగా మిషన్‌తో గడ్డి కట్టలు కట్టించి ఆ గడ్డి కట్టలను వేములవాడ రాజన్న ఆలయంలోని గోశాలకి ట్రాక్టర్ ద్వారా తరలించారు.విషయం తెలుసుకున్న వైస్ ఎంపిపి ఆవుల సత్యం,నల్ల నర్సింహారెడ్డి సందవేని అనూష-సతీష్‌లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్ర మంలో లక్కాకుల సంజీవ్,రాపల్లి రాజిరెడ్డి,నల్ల మహిపాల్, తమ వంతు సహకారాన్ని అందించారు.

## రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడు కలను ఆదివారం నిర్వ హించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద రాజీవ్‌గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేశారు.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ హాయంలో పేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరిందని అన్నారు.భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని పేర్కొన్నారు.దేశం కోసం సేవ చేయడంతో పాటు ప్రాణాలు సైతం అర్పించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంగనభట్ల దినేష్,వేముల రాజేష్,సింహరాజు ప్రసాద్,రఫీయొద్దిన్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు హుస్సేన్ లు మాట్లాడుతూ.... అతి చిన్న వయసులోనే ప్రధాని పదవి చేపట్టి అనేక సంస్కరణలు తీసుకువచ్చి టెక్నాలజీ వ్యవస్థను ముందు చూపుతో దేశంలో ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీదేనని,



అంతేకాకుండా దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు అడుగులు వేయడం మొదలు పెట్టారు. కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన తీర్పు రేపు దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబో తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు గంగాడి రాజిరెడ్డి, వడ్డేపల్లి కొము రయ్య, చదువు జయపాల్ రెడ్డి, గిరవేన సాయిలు, మండల రాజయ్య, మండల అనిల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిఖిత వివాహానికి నిజామాబాద్ మహిళ మున్నూరుకాపు సంఘం

### వధువు వివాహానికి పుస్తె,మెట్టలు,పట్టుచీర అందజేత

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మిట్టపల్లి గ్రామం డిచ్‌పల్లి మండలం,నిజామాబాద్ కుమారి నిఖిత వివాహానికి శివ బాలాజీ కన్స్ ట్రాక్షన్ అధినేత కుంట సంజీవ్,డాక్టర్ కంచెటి కవిత,బంటు రజిత దాతృత్వంతో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర కార్యదర్శి జగడం రచన ఈసి మెంబర్ జగడం సృజన ఆధ్వర్యంలో పుస్తె,మెట్టలు,పట్టుచీర,పసుపు,కుంకుమను అందించి వధువుకి భరోసాగా ఉంటామని ఆశీర్వదించిన ఉమ్మడి నిజామాబాద్ మహిళ మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో అర్చన,పద్మ, మహిళ మణులు హాజరయ్యారు.

## వృద్ధాశ్రమానికి రూ.12 వేలు అందజేత

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం గుట్ట ప్రక్కన శివనగర్ కాలనీలో ఉన్న శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమునకు అనుబంధంగా ఏర్పాటైన అనాథ పిల్లల ఆశ్రమ గదుల నిర్మాణం కోసం మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కొండి రజిత (అమిత్ హాస్పిటల్ నర్స్,జగిత్యాల) జన్మదినం సందర్భంగా వారి భర్త కొండి నవీన్‌కుమార్ రూ.7 వేలు ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివశంకర్‌కు అందించారు.అలాగే కరీంనగర్ పట్టణంలోని కాపువాడకు చెందిన బొల్లం ఈశ్వర్ చందర్ కుమారుడు బొల్లం అరవింద్ (ప్రస్తుతం సింగపూర్‌లో నివాసం) ఆశ్రమ బ్యాంకు ఖాతాకు రూ.5 వేలు నగదు పంపించారు. ఈ కార్యక్రమంలో సాంబారి లక్ష్మి-మల్లేష్, బాపురెడ్డి, సుదర్శన్,సత్తయ్య,సునీత,ఎనుగుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బొల్లం రమేష్,కాసం రాజశేఖర్‌లు నియామకం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి పట్టణ,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బొల్లం రమేష్,కాసం రాజశేఖర్‌లను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన (2023-25) సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులుగా రేణికుంట రాజేశంను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు బొల్లం రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కుల బాంధవులకు ధన్యవాదాలు తెలిపారు.ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి అన్ని వేళల అందుబాటులో కృషి చేస్తానని అన్నారు.



## భూమయ్య సేవలు ఆదర్శనీయం

### సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలో సీనియర్ సిటిజన్స్‌కు సేవలు అందిస్తూ,ఆధ్యాత్మిక సేవల్లో తరిస్తున్న ఎలగందుల భూమయ్య సేవలు వెలకట్టలేనివని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.ఆదివారం భూమయ్య దంపతుల 51వ వివాహ వార్షికోత్సవం వేడుకలను ఆయన స్వగృహంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి హరి అశోక్‌కుమార్ వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు.తమ సంఘంలో సభ్యుల ప్రతి ఒక్కరి పుట్టినరోజు,వివాహ వార్షికోత్సవం వేడుకల్ని తమ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి బి.కరుణ, నాయకులు సామ సత్యనారాయణ,కొండాపూర్ యాకూబ్, ఎక్బాల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కార్యదర్శి మురళీధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ ఔదార్యాం

### - రోడ్డుపైన గాయపడ్డ గేదెకు సపర్యలు

*మంథని - ప్రభాతవార్త*



మంథని పట్టణశివారులోని కూచ్‌రాజ్‌పల్లి గ్రామంవద్ద ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్డుపైన గాయాలతో పడిపోయిన గేదె విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ సకాలంలో స్పందించి ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకుని దానికి సపర్యలు చేసి పశువల ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపైన తీవ్రగాయాలతో పడిపోయి గేదె విషయం తెలుసుకున్న కౌన్సిలర్ అక్కడికి వెళ్లి రోడ్డుపై నుండి పక్కకు తీసుకవచ్చి దానికి ప్రథమచికిత్స అందించి గేదె యజామానికి సమాచారం అందించి పశువుల ఆసుపత్రికి తరలించారు. కాగా సకాలంలో తన గేదెను రక్షించిన కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్‌ను గేదె యజామాని కృతజ్ఞతలు తెలిపారు.



మెటుపల్లి వార్త

## చెరువులో విష ప్రయోగంతో చేపలు మృతి

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని ఆత్మకూర్ గ్రామ శివారులోని పెద్ద చెరువులో చేపలు మృత్యువాత పడినట్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఆదివారం తెలిపారు. ఈమేరకు వారు మాట్లాడుతూ గ్రామంలోని మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత ్వం అందజేసిన 50వేలు, సంఘం తరుపున 40వేల చేపపిల్లలను వర్షకాలంలో చెరువులో పోసి పెంచుతుండగా ఇటీవల మా చెరువులోని చేపలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనంగా పట్టుకుపోతుండగా పట్టుకోవడానికి ప్రయత్నించగా వారు తప్పించుకుని పారిపోయారు. ఆదివారం చెరువు వద్దకు మత్స్యకారులు చేపల వేట కోసం వెళ్ళగా చేపలు మృతి చెంది నీటిపై తేలాయి. దీంతో ఆందోళన చెందిన మత్స్యకారులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో మందు పోసి చేపలను చంపి ఉంటారాని అనుమానం వ్యక్తం చేస్తూ సంఘ సభ్యులతో కలిసి మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ఓ ఫిర్యాదు చేశారు.

## ఈనెల 25న ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోని మెట్‌పల్లి, కోరుట్ల, కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని వివిధ ఎక్సైజ్ సంబంధిత కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు ఈనెల 25న ఉదయం 10.30లకు మెట్‌పల్లిలోని ప్రోహిబిషన్, ఎక్సైజ్‌స్టేషన్‌లో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈనెల 25న సంబంధితా సమయానికి మెట్‌పల్లి ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల బలోపేతానికి పాటుపడాలి

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచి కళాశాల బలోపేతానికి కళాశాల లెక్చరర్లు పాటుపడాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసానికి నియోజకవర్గ పరిధీలోని జూనియర్ కళాశాల లెక్చరర్లు కలిసి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఆశ వర్కర్లు, విద్య, వైద్య రంగాల ఉద్యోగులు, విఆర్ఏల తో పాటు ప్రభుత్వ విభాగంలో పనిచేసే వారందరికి మేలు కలిగించే నిర్ణయాలను సిఎం తీసుకుంటున్నారు అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని జూనియర్ లెక్చరర్ లు వినియోగించుకుని ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేసే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసి కళాశాలలను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జూనియర్ లెక్చరర్ల సంఘం నాయకులు శాలువా బోకేలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జింజర్ లెక్చరర్లు తిరుపతి రెడ్డి, అక్కినేని శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, నర్సయ్య, రాజయ్య, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ రాజు, రాజగోపాల్, శ్రీధర్ పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

**-టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు**

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయనమి టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు తెలిపారు. ఆదివారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన చి త్రపటానికి సుజిత్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సుజిత్‌రావు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశంలోనే ఐటి రంగానికి నాంది పలికి కోట్లాది మంది యువకులకు ఉపాధి కల్పించి రాజీవ్‌గాంధీ అద్యుదయ్యాడని తెలిపారు. ఓటు హక్కు వయస్సు 21సం.ల నుంచి 18సం.లకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించాడాని దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థ తీసుకవచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకవచ్చిన మహానుభావుడని కొనియాడారు. ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారాని ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తుకు చేశారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తుందని రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎఆర్ అక్బర్, నాయకులు మహ్మద్ రాజీ, కల్లెడ గంగాధర్, న్యావనంది నర్సయ్య, మహ్మద్ ఫక్రీద్దిన్, బైండ్ల శ్రీకాంత్, సాగర్, రాజు,ముద్దం ప్రశాంత్, కోరె రాజు, ముజిద్, సాయి, విఘ్నేష్, శాజబ్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జువ్వాడి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబం నుండి మూడవ వ్యక్తిగా గొప్ప రాజకీయ వారసత్వనేపథ్యం, దిగ్గజ నేతలతో కూడిన ఉన్నత కుటుంబంలో జన్మించిన రాజీవ్‌గాంధీ దేశాన్ని కొత్త దిశగా నడిపించారాని, టెలిక మ్యూ నికేషన్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్ళిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్‌గాంధీ నవసమాజ స్థాపన కోసం కృషి చేశారాని, భారతదేశ 6వ ప్రదానిగా 1984, అక్టోబర్ 32న తల్లి ఉక్కు మహిళ ఇందిరాగాంధీ మృతితో ప్రజల అభిష్టం, పార్టీ కార్య కర్తల ఆకాంక్ష మేరకు రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చారాని తెలిపారు. రాజీవ్‌గాంధీ శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు చేసిన మానవ బాంబు దాడిలో దేశం కోసం మృతి చెంది అమరుడయ్యాడాని ఆయన వర్ధంతి మే 21న జాతీయ తీవ్రవాద వ్యతిరేక వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, ముకిమ్, కమ్మ శంకర్, చెన్నూరి శివ, కోటీశ్వర్‌రెడ్డి, జెట్టి లక్ష్మన్, హరీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మసాడి గోపాల్ రావు

**ఇల్లందకుంట, ప్రభాత వార్త:**



ఇల్లంద కుంట మండల కేంద్రంలో ఆదివారం ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అందరూ సమావేశమై అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా మసాడి గోపాల్ రావు ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా జంగా శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా ముశ్యం రామకృష్ణ, కోశాధికారి గన్ను భాస్కర్, గౌరవ సలహదారుగా చందా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షునిగా ముశ్యం కాశీనాథం నియమి తులైన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ.... తనపై ఎంతో నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తన తోటి డీలర్లుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, అలాగే అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మార్కండేయ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న మార్కండేయ ఆలయ నిర్మాణానికి ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ రూ. 10116, రాష్ట్ర కమిటి సభ్యులు భోగ వెంకటేశ్వర్లు రూ. 11000 విరాళం అందజేశారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణం పనుల్లో తమ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ములుక మల్లయ్య, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, మేడంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు అల్లే రాజయ్య, నాయకులు కొండబత్తిని గంగాధర్, అల్లే శంకర్, వీరపత్తిని గంగాధర్ పాల్గొన్నారు.

## మానాలలో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం మాండల గ్రామంలో నిర్మించిన పోచమ్మ తల్లి నూతన ఆలయంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం ఈనెల 19 నుండి ప్రారంభం కాగా ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు ఆలయంలో ప్రత్యేక పూజలు దేవతా మాల మంత్రం భవనం, శాంతి పౌష్టిక భవనం అనంతరం దేవి యంత్ర మూర్తి శిఖర ప్రతి శాప ప్రాణ ప్రతి సభ కార్యక్రమాలను ముత్యాల సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రతిష్టాప



కార్యక్రమానికి వచ్చి పోచమ్మ తల్లిని దర్శించుకుని అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగా రెడ్డితో పాటు మానాల గ్రామ సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఉప సర్పంచ్ రాజన్న పాల్గొన్నారు.

# తరుగు పేరిట రైతులకు కుచ్చుటోపి..!

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహకుల నిర్వాకం**

**-లబోదిబోమంటున్న రైతులు**

**-కనగర్తిలో ధాన్యం కొనుగోళ్లను అడ్డుకున్న రైతులు**

**-200 గ్రాముల అధికంగా తూకం**

కోనరావుపేట,ప్రభాతవార్త

వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరిట నిర్వహకులు రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. ఒక్కో బస్తాకు అదనంగా 200 గ్రాములు తూకం వేస్తూ రైతులను దోపిడికి పాల్పడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతుల నుంచి ఎలాంటి అదనంగా వసూల్ చేయవద్దని, నిబంధనలు విరుద్ధంగా కొనుగోలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికి, క్షేత్రస్థాయిలో అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రైతుల సంక్షేమం కోసం పని చేసే కోనరావుపేట సింగిల్ విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికంగా తూకం వేస్తూ, రైతులను దోచుకుంటున్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని కోనరావుపేట సింగిల్ విండో కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో బస్తాకు అదనంగా 200 గ్రాముల తూకం వేస్తున్నారు. దీనిని అలస్యంగా గమనించిన, రైతులు ఆదివారం కొనుగోళ్లను అడ్డుకున్నారు. ఎందుకు అదనంగా తూకం వేస్తున్నారని నిర్వహకులను నిలదీ యగా, మిల్లులకు తరలించిన తర్వాత తరుగు ఎక్కువగా పోతుందని అందుకే ఎక్కువ తూకం వేస్తున్నామని చెబుతున్నారని రైతులు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం బస్తాకు 40 కిలోల 600 వందలు మాత్రమే వేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి, మిల్లులుకు తరలించే సమయంలో మరో 2 కిలోలు అదనంగా వేసినప్పటికి రైతులు పట్టించుకోవడం లేదు. కానీ ఇదంతా తీసుకున్నప్పటికి, తూకంలో లోపం ఉందనీ, మరో 200 గ్రాములు అదనంగా తీసుకోవడం ఏమిటని రైతులు నిర్వహకులను నిలదీశారు. తూకం సరిచేసుకునే వరకు కేంద్రంలో కొనుగోళ్లు నిలిపివేయాలని అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమి లేక నిర్వహకులు కొనుగోళ్లు నిలిపివేశారు. కాగా ఇప్పటికే ఆకాల వర్షాలతో వరి పంట దిగుబడులు కొల్పోయిన రైతులు, పుట్టెడు దుఖ:లో ఉన్న ఉండగా, ములిగే నక్కపై తాటికాయపడ్డట్టు చందంగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లు తప్పు చేస్తే, సరిచేయాల్సిన సింగిల్ విండో నిర్వహకులు, వారే రైతుల నుంచి అధికంగా తూకం వేసి మోసం చేయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కొనుగోళ్ల పై ఉన్నతాధికారులు దృష్టి సారించి, సక్రమంగా తూకం వేసి, తూకం మిషన్‌లను సరి చేసి, కొనుగోళ్ల ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

# రాజీవ్ గాంధీ త్యాగాలు మరువలేనివి..

**- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన విగ్రహానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు మాట్లాడుతూ ఆదునిక భారత దేశాన్ని రూపొందించడంలో రాజీవ్ గాంధీ విధానాలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ దేశం కోసం చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. దేశంలో సమాచార, ఎలక్ట్రానిక్ విప్లవానికి రాజీవ్ ఆద్యుడని, ప్రపంచంలో పేరుగాంచిన ఐటీ రంగ సంస్థలకు మన దేశస్తులు సీఈవోలుగా నేడు కొనసాగడానికి రాజీవ్‌గాంధీ దేశంలో వేసిన ఐటీ పునాదులే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్‌గౌడ్, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ళ అభినయ్, పయ్యావుల శ్రీనివాస్, ఆత్మకూరి నాగరాజు, శ్యామ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్‌గాంధీ**

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్**

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా తంగళపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుక్క శేఖర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రజలతోనే ఉంటూ ప్రజల కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడని పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఓటు కనిష్ట వయోపరిమితి 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క రాజశేఖర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎగుర్ల ప్రశాంత్, పయ్యావుల శ్రీకాంత్, పసుల వంశీ, విజయ్, రమణారెడ్డి, దూస రాహుల్, అనూష్, నానిష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల సమస్యలను పరిష్కరించాలి

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త :



వీవోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో గత 16 రోజులుగా వివోఏలు చేస్తున్న నిరవదిక దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ దీపికలుగా సీఏలుగా, వీవోఏలుగా మహిళా గ్రూపులకు, ఐకెపిలకు చేదోడు వాదోడుగా మహిళా సంఘాలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తున్న వీవోఏలు 3900 రూపాయల చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకుంటూ వస్తున్న సందర్భంలో మారుతున్న కాలానికి అనుగుణంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కారణంగా కుటుంబాలు గడవని పరిస్థితులలో నెలకు 18 వేల రూపాయల గౌరవ వేతనం ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో వివోల కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే వారికి తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు ఇచ్చేదని అదేవిధంగా వారి కుటుంబానికి ఆసరాగా 70 వేల రూపాయలు ఇచ్చే విధానం ఉండేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం అనేక రకాలుగా పార్టీ కార్యక్రమాలకు వాడుకొని ఇప్పుడు వారి కుటుంబాలను రోడ్డున పడేయడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం కుమార్, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల సంతపూరి బాలకృష్ణారెడ్డి, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, దబ్బెటి వెంకన్న, పోతరాజు రవి, ఉలిసే శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలో పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో రాజీవ్ గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి,పంచాయితీ రాజ్ వ్యవస్థని తీసుకొచ్చిన నాయకుడు అని అన్నారు. మహిళలకు,దళితులకు గిరిజనులకు ,మైనార్టిలకు రాజీకయ శక్తి అందిచిన భారతరత్న మాజి ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, అకునూరి బాల్‌రాజ్, సూర దేవరాజ్, శ్రీరాముల వేంకటేశ్, నక్క నర్సయ్య, చక్రవర్త, మంగా కిరణ్, రాములు, శ్రీనివాస్, వెంకటేశం, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## జనపాల శంకరయ్యకు చిలుముల మల్లవ్వ రాజయ్య పురస్కారం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల జిల్లా కవులకు ఖీల్లా అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. అదివారం జడ్పి క్యాంప్ కార్యాలయంలో కవి జనపాల శంకరయ్యకు చిలుముల మల్లవ్వ రాజయ్య స్మారక సాహితి పురస్కారం జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అందజేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జనపాల శంకరయ్య లంబాడీల జీవితం సాహిత్యంపై పరిశోదన చేయడంతో పాటు వివిధ ప్రకియల్లో రచనలు చేశారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వంతో కవులను,కళాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. కుల వృత్తులకు కూడ ప్రాధాన్యత ఇస్తు వృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల తెలంగాణ గ్రాడ్యూట్స్ ఆసోసియోషన్ అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్,తెలంగాణ వివేక రచయిత సంఘం అధ్యక్షుడు వాసరవేణి పరశురాం, సిసాస ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల నర్సింగంగౌడ్ అధ్యక్షతన రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడు, ఓటు హక్కు వయస్సు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకువచ్చిన మహానుభావుడు, భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగంగౌడ్, మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్‌గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పొన్నాల పర్శరాం, సీనియర్ నాయకులు సామల గణేష్, చిలుక శ్రీనివాస్, మామిడాల విజయ్, ఎండీ సలీం, పయ్యావుల శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పోర్టును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పోర్టును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ మకరంద్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ జగిత్యాల ఆదేశాల మేరకు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జగిత్యాల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జగిత్యాల ఫోర్ట్ నందు ఆదివారం ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమం నందు మున్సిపల్ చైర్మన్,డిపివో దేవరాజ్,అడిషనల్ డిఆర్డీవో నరేష్,కౌన్సిలర్లు,మున్సిపల్ డిఈ,నవ్య,కళ్యాణి,వారి టీం,శానిటేషన్ సిబ్బంది,మెప్మా మహిళలు,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది,ఎన్ఎస్ఎస్,లోకల్ యూత్,మహిళలు,ప్రజలు,పెద్ద ఎత్తున 150 మందికి పైగా స్వచ్ఛందంగా శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు,ఎండిపోయిన మొక్కల తొలగించడం, ప్లాస్టిక్, కవర్లు, బాటిల్‌లు మొదలైన పొడిచెత్తను ట్రాక్టర్‌లు, డోజర్‌లు, జెసిబిలు, గ్రాస్ కటింగ్ పనిముట్లు,పారలు,మొదలైవి ఉపయోగించి చాలా విజయవంతంగా పరిశుభ్రం చెయ్యడం జరిగింది.ఈ స్పెషల్ శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి గ్లోవ్స్,క్యాప్స్ అడిషనల్ కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ చెయ్యడం జరిగింది.కోట లోని బావుల నందు బయో ఎంజయ్ వేసి ఆ యొక్క నీటిని పరిశుభ్రత కోసం స్వయంగా బయో ఎంజం ద్రావకంని పిచికారీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం సంతకాల సేకరణ ప్లాస్టిక్ నిషేధం కోసం ప్రతిజ్ఞ ఈ శ్రమదానం కోసం వచ్చిన ప్రతి ఒక్కరితో చేయించడం జరిగింది.మున్సిపాలిటీ స్టాల్ నందు ప్లాస్టిక్ రీ



యూస్,రెడ్యూస్,రీసైకిల్ అనే ఆర్ఆర్ఆర్ కాన్సెప్ట్‌ని పరిశీలన చేయ్యడం జరిగింది.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల మంద మకరంద్ మాట్లాడుతూ స్టార్ ఆకారంలో ఉన్న కోట తెలంగాణలో మన జగిత్యాల కోట మాత్రమే అని దీనిని పరిరక్షణ చేయాల్సిన బాధ్యత మన అందరిదీ అని మన జిల్లా మంత్రి,జిల్లా కలెక్టర్,జెడ్పి చైర్‌పర్సన్,మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు,ఎన్ఎస్ఎస్,యూత్ ఆర్గనైజేషన్‌లు, ప్రజల సహకారంతో శ్రమదానం చేసి కోటని పరిశుభ్రంగా అందంగా తయారు చేసామో అదేవిధంగా ఇంకా అభివృద్ధి చేస్తామని ఇటువంటి కార్యక్రమాలు తరుచూ చేసి తెలంగాణలో ప్రముఖ రాష్ట్ర పర్యటక ప్రాంతంగా తయారు చేస్తామని తెలియజేశారు.ఈ శ్రమదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.






# రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# కర్తవ్యాలను కార్మికులకు బోధించేందుకే మహాసభలు

### - సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబా




**గోదావరిఖని, ప్రభాతవార్త:** కర్తవ్యాలను కార్మికులకు బోధించేందుకే మహాసభలు నిర్వహించడం జరుగుతుందని సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబా అన్నారు. సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆదివారం యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను నష్టాల పేరుతో కేంద్రం కారు చౌకగా అమ్మేస్తుందని అన్నారు. ఈ తరుణంలో 11వ వేతన ఒప్పంద రెండు సంవత్సరాలు లేటుగా జరిగిందని తెలిపారు. ఈ విధానాలను మొదటి నుంచి సిఐటియు వ్యతిరేకిస్తూ ఐదు జాతీయ సంఘాలను కలుపుకొని వేతన ఒప్పందం పూర్తి చేసిందని అన్నారు. గౌరవ అధ్యక్షులు పి.రాజారావు మాట్లాడుతూ వేతన ఒప్పనందం దేశంలోని బొగ్గు గని కార్మికుల విజయమని, ఈ మహాసభలో ప్రభుత్వ రంగ పరిశ్రమలైన బొగ్గు పరిశ్రమలను కాపుకోవడం కోసం ఐక్య ఉద్యమాలను ఏర్పాటు చేసి, కార్మికులను చైతన్య పరిచి పోరాట ఆందోళన, కార్యక్రమాలలో పాల్పంచుకునే విధంగా తీర్మాణాలు చేస్తారని, ఉద్యమాలకు సిద్ధం ఉండాలని పిలుపునిచ్చారు. సభలో నాయకులు మంద నర్సింహ రావు, నాగరాజు గోపాల్ యాకయ్య, వి.కుమారస్వామి, ముత్యం రావు, మెండే సారయ్య, మేదరి శ్రీనివాస్, మూడు డివిజన్ల నాయకులు ఉల్లి మొగిలి, డి.కొమురయ్య తదితరులున్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల వేడుకలు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్థులు తమ కులదైవమైన రేణుక ఎల్లమ్మ బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. వేడుకలలో మొదటిరోజైనా ఆదివారం ప్రతి ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ళతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో కొలువైన పోచమ్మ తల్లి ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో బోనాలు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు కొండపాక రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గౌడ కులస్థులు వృత్తి ఎంతో సాహసోపేతమైనదని అలాంటివృత్తిలో ప్రమాదాలు చేసుకోకుండా రేణుక ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు తమపై ఉంటాయని అన్నారు. ఆ తల్లిని స్మరిస్తూ ప్రతి ఐదేళ్ళకు ఒక మారు మూడు రోజుల పాటు రేణుక ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. వేడుకలలో బోనాలను నెత్తిపై పెట్టుకుని తల్లికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. మంగళవారం సాయంత్రం గౌడ కులానికి చెందిన మహిళలందరూ తాటి వనంలో కొలువుదీరిన రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఊరేగింపుగా బోనాలు ఎత్తుకుని వచ్చి తల్లి సన్నిధీలో ఉంచుతారని, బుధవారం ఉదయం రేణుక ఎలమ్మ తల్లికి బోనాలు, నైవేద్యం సమర్పించడం జరుగుతుందన్నారు. వేడుకలలో ఇబ్బందులకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నేరేళ్ళ రాజమల్లు గౌడ్, ఎంపిటిసి సభ్యురాలు నేరేళ్ళ వసుంధర, వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ నేరెళ్ళ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ ఒల్లాల చిరంజీవి గౌడ్, సంఘం ప్రతినిధులు నాగపురి రాజమల్లు, పల్లెర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి సేవలందించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి సేవలందించిన గొప్ప వ్యక్తి దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. దివంగత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక జిఎం కాలనీ మూలమలుపు వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్, ఐటి, కమ్యూనికేషన్ రంగాల్లో దేశాన్ని పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, రాజకీయాలలో యువతకు ప్రోత్సాహం అందించే అవకాశం కల్పించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, రానున్న రోజుల్లో మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు వచ్చేందుకు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదరబోయిన రవి కుమార్, కార్పొరేటర్లు



మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, బొంతల లచ్చన్న, రవి యాదవ్, యుగేంధర్, పంజా శ్రీను, తిప్పారపు శ్రీను, నజీం, కౌటం సతీష్, దూళికట్ట సతీష్, అడప సాయి, కిరణ్, మేకల పోశం, మాటూరి సత్యప్రసాద్, మాటేటి సతీష్, ఎండి.యాకుబ్, కీర్తి నాగరాజు, ఎర్ర మధు, కుంట సది, పీక అరుణ్, సిరిపురం మహేష్, సొల్లు రామస్వామి, గడ్డం సది, కిరణ్, బండి చందు, శంకర్, ఆరిఫ్, ఆశ్రఫ్, అశోక్, అడప క్రిష్ణ తదితరులున్నారు.

# ఇంటర్లో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన పాటిల్ వర్ష

### - అభినందించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ఫలితాలలో 992 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కుమారి పాటిల్ వర్షకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం,సంతోషకరం అని అలాగే భవిష్యత్తులో కూడా బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు.పాటిల్ వర్ష తండ్రి పాటిల్ దరందీప్ కథలాపూర్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వర్ష తండ్రి ధరందీప్,టిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్‌నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనంద్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తునికి వెంకట సుధీర్, కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు అబ్దుల్ వాజిద్ పాల్గొన్నారు.



# పంచాయతీలో ప్రక్షాళన.. పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై ప్రక్షాళన పర్వపర్వం కొనసాగుతుంది. గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ప్రతాప శిరీష నిధుల దుర్వినియోగం చేసినందుకు గాను సంజాయిషి కోరుతూ పంచాయతీ కార్యదర్శి ఎండి.మజీద్ కు మెమో జారి చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీచేశారు. గ్రామపంచాయతీలో పన్నులు వసూలు చేస్తూ వచ్చిన నిధులను జిల్లా కోశాగారంలో జమచేల్సింది పోయి, అధికారులు తమ ఇష్టం వచ్చినట్లుగా వాడుకున్నట్లుగా తెలియడంతో, సంబంధిత పై అధికారులు సైతం దీనిపై తెలిసి, తెలియనట్లుగా ఉండడంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విచారణలో జడ్పి డిప్యూటీ సీఈవో గీత ఆగ్రహం వ్యక్తం చేశారు. జూనియర్ అసిస్టెంట్ శిరీష గత 2021, 22సంవత్సరంలో వసూలు చేసిన రూ.60వేల51లు, 2022, 23సం.లో వసూలు చేసిన రూ.1లక్ష70వేల265, మరియు 2023, 24సం.లో వసూలు చేసిన రూ.3లక్షల23వేల22లు కాగా మొత్తంగా 5లక్షల53వేల340లు స్వంతానికి వాడుకున్నట్లుగా స్పష్టంగా తెలుస్తుందని డిపివో జారీచేసిన మెమోలో వివరించారు. పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తం డబ్బులు స్వంతానికి వాడుకోవడానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి మజీద్‌పై శాఖపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో 3రోజుల గడువులోగా సవివరణమైన సంజాయిషీ కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శికి మెమో జారి చేశారు. గడువులోగ



సంజాయిషి సమర్పించని పక్షంలో అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా శాఖపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. కాగా గ్రామంలోని ఇంటి పర్మిషన్ విషయమై రూ.5వేలు లంచం తీసుకున్నందుకు బిల్‌కలెక్టర్ మధు ను సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు విధితమే. గ్రామపంచాయతీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని, దీనిపై పై అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్వయాన మేజర్ గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం కోస మేరుపు.

# రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**ఎండపల్లి ప్రభాతవార్త :** తెరాస పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరినారు.ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామం నుంచి యాదవ హక్కుల కమిటీ జిల్లా కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్బూ మ్యాకల సంతోష్ నాయకుడు 170 మంది,బిజెపి నుండి 30 మంది,రాజన్నల సంఘం నుంచి సంగ రమేష్ యాదవ్,మొగిలి జంపయ్య,వార్డు సభ్యులు ఇందూర్తి లింగమ్మ,మంతెన భూమయ్య,పొడేటి సత్తయ్య(గౌడ సంఘం),బిజెపి నాయకులు మంతెన సురేష్,రజక సంఘం,ముదిరాజ్ సంఘం నాయకులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో 200 మంది చేరినారు.

# రైతు ధ్యేయమే నా లక్ష్యం

- జై జవాన్ జై కిసాన్ నా నినాదం - నేను ఇప్పటికీ,ఎప్పటికీ రైతు పక్షపాతినే
- లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘం
- అధ్యక్షులుగా పన్నాల తిరుపతిరెడ్డి నియామకం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు.లక్ష్మీపూర్ రైతులతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన గొల్లపల్లి మండలం, వెంగళాపూర్, శ్రీరాములపల్లి, నందిపెల్లి, జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, ధర్మారం, పోలాస, రఘురాములకోట, జగిత్యాల అర్బన్ లోని మోతె,అంతర్గాం గ్రామ రైతులతో ముందుగా లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు.దీనికి అనుభంధంగా లక్ష్మీపూర్ పార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని ఆరు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు.రైతులను చైతన్య పరచడంలో రిటైర్డ్ జిల్లా వ్యవసాయ అధికారి దన్నపునేని అశోక్‌కుమార్ కీలకంగా వ్యవహరించారు.ఈ సంస్థలో దాదాపు 600 మంది వరకు రైతులు సభ్యులుగా ఉన్నారు.ప్రతి మూడు నెలలు లేదా ఆరు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సంస్థను ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే విషయాలపై చర్చిస్తారు.ఈ కార్యక్రమంలో రైతు సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా పన్నాల తిరుపతిరెడ్డిని ఎన్నుకొన్నారు.ఇలా



ఎన్నుకోవడం ఇది నాలుగోసారి.అధ్యక్షులుగా నన్ను ఎన్నుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని నేను ఇప్పటికీ ఎప్పటికీ రైతు పక్షపాతినేనని, రైతులు నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను రైతు శ్రేయస్సుకై అహర్నిశలు పాటుపడతానని సభాముఖంగా తెలియజేశారు. జరిగిన ఎన్నికల్లో భాగంగా అధ్యక్షులుగా పన్నాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా గర్వంద చిన్న గంగయ్య,గడ్డం లింగారెడ్డి,గడ్డం రాజిరెడ్డి, క్యాతం గంగారెడ్డి, పన్నాల వెంకట్ రెడ్డి,నలువాల పోచయ్య,సంగ తిరుపతి,బద్దం మనోహర్‌రెడ్డి, కాటిపెల్లి కుమార్,నల్ల రాజేశ్వర్‌రెడ్డి,డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ సేవలో ముందంజలో ఉంటుంది


- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు




**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ సేవలో ముందంజలో ఉంటుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కట్కూం రాకేష్ అధ్యక్షతన మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ 14 చార్టడ్ డే సెలబ్రేషన్ ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, రేకుర్తి ఐ హాస్పిటల్ చెర్మెన్ కొండ వేణుమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవలు అత్యధికంగా నిర్వహిస్తున్నారాని తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. మెట్‌పల్లి లయన్స్‌క్లబ్‌లో తాను సభ్యుడిగా ఉండడం తనకేంతో గర్వకారణంగా ఉందని వారికి ఏమి సహకారం కావాలన్న తన తరుపున అందిస్తానని తెలిపారు. లయన్స్‌క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. రేకుర్తి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామాల నుండి వచ్చే వారికి ఉచిత ఆపరేషన్లు, గుండె ఆపరేషన్లు, గురుకులాలకు సౌకర్యంలో కల్పించడం అభినందనీయమని తెలిపారు. రేకుర్తి హాస్పిటల్ చైర్మెన్ కొండ వేణుమూర్తి మాట్లాడుతూ మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ మెట్‌పల్లి కోరుట్ల పట్టణం మధ్యలో ఎక్కడైనా స్థలం కేటాయిస్తే లయన్స్‌క్లబ్ ఐ హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సహకాంతో పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో లయన్స్‌క్లబ్ సేవలో ముందుకువెళ్తుందని ఇందుకు క్లబ్ సభ్యుల సహకారం ఎంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఇల్లెందుల శ్రీనివాస్, ఇందూరు రాకేష్ కోట గంగజీవన్, వడ్డేపల్లి శ్రీనివాస్, పోహర్ తుకారాం, కిరణ్ చాప, దిలీప్‌రావు, పోలీస్ శ్రీనివాస్, మైలారం లింబాద్రి, బాస నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ నాయకుడు శ్రీనుబాబు



**మంథని - ప్రభాతవార్త:** స్వర్గీయ మాజీప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్క కార్యకర్త నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాని ్న అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశ ప్రజలందరిని ఒకేతాటిపైక తీసుకవచ్చి గొప్పవ్యక్తి అన్నారు. రాజీవ్‌గాంధీ అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానంలో సుస్థర స్థానాన్ని సంపాదించాడని ఆయన అన్నారు. యువకులకు దేశ భవిష్యత్తులో భాగస్వామ్యం ఉండాలని 18సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు కల్పించిన మహనీయుడని ఆయన అన్నారు. సిడాట్ అనే కార్యక్రమం ద్వారా టెలిఫోన్‌ను గ్రామాల్లోని ప్రజలు ఉపయోగించుకునేలా కృసిచేసిన వ్యక్తి అన్నారు. దేశంలో అతిచిన్న వయసులో ప్రధాని పదవినిఅలంకరించి చరిత్రసృష్టించాడన్నారు. రాజీవ్‌గాంధీ ఉగ్రవాదుల చేతిలో మరణించటం దురదృష్టమన్నారు. రాజీవ్‌గాంధీ ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు,నాయకులు ఆజీంఖాన్, పేరవేన లింగయ్యయాదవ్, జంజర్ల శేఖర్, భండారి ప్రసాద్, నాగుల రాజయ్య, కుడుదుల వెంకన్న, పెంటరి రాజు, ఆరిఫ్, ఏలు ్ల రాజు, రాంరాజశేఖర్, అయిలి ప్రసాద్, మంథని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో రుద్రంగి విద్యార్థుల ప్రతిభ

**చందుర్తి, ప్రభాతవార్త :** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో రుద్రంగి మండల కేంద్రం నుండి డి.జాహ్నవి, ఒ.అశ్విత్ వెండి పతకాలు, ఒ.మహశ్విత, డి.అవంతిక, ఆర్.చరిత కాంస్య పతకాలు సాధించారు. వీరిని కోచ్ సుజీవన్, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.



# వివిధ పుస్తకాలను ఆవిష్కరించిన జీ.వీ.రామకృష్ణారావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వేంద్రియాణాం నయనం ప్రధానం, చిత్రక వనం, అధ్యాత్మిక ఆరోగ్య విషయాలు, విశ్లేషణలు, వివరాలు పుస్తకాలను ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా ఛైర్మన్ జి.వి.రామకృష్ణారావు హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా లయన్స్ క్లబ్ సభ్యులు చిదుర సురేష్, కోల అన్నారెడ్డి, రచయితలు రాపోలు శ్రీదేవి, కార్టూనిస్ట్ కళ్యాణం శ్రీనివాస్, సాహితివేత్తలు నందినేని నరేంద్ర, నీలగిరి అనిత, బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# రైస్‌మిల్లర్లు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ధాన్యం కేంద్రాలలో రైతులు శుద్ధిచేసి వ్యవసాయ అధికారి పరిశీలించి ధృవీకరించిన అనంతరం రైస్ మిల్లుకెళ్లిన లారీలలోని వరిధాన్యం తరుగు కింద కట్‌చేస్తే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.వ్యవసాయ మార్కెట్ చల్‌గల్‌లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి,రైతులతో మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.నియోజకవర్గంలో మొట్టమొదట చల్‌గల్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని,10 రోజుల్లోగా వరిధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందని,రాష్ట్రంలో 3 రేట్లు వరిపంట సాగు విస్తీర్ణం పెరిగిందని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి 24 గంటల కరెంటు,మిషన్ కాకతీయ,కాళేశ్వరం ప్రాజెక్టు,చెక్‌డ్యాంలు,రైతు బంధు కార్యక్రమాలతో పంట సాగు పెరిగిందని అన్నారు.గతంలో కరెంటు మోటర్‌లు,ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలితే దిక్కు లేదని నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు.రైతుబంధు ద్వారా చల్‌గల్ గ్రామానికి రూ.8 కోట్లు మంజూరు చేశామని,రాష్ట్ర ఏర్పాటు తర్వాత 199 కరెంటు పోల్స్,21 ట్రాన్స్‌ఫార్మర్‌లు వేశామని,744 కరెంటు మోటర్‌లకు ఉచిత విద్యుత్ ద్వారా 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ధాన్యాన్ని తూర్పార బట్టి ఇస్తే ఒక్క కిలో కట్ కాకుండా చూస్తామని సమస్య ఉంటే దృష్టికి తేవాలని అన్నారు.ప్రతిపక్షాలు మాటలు ఫోటోలకే పరిమితమని,పనిచేసే ప్రభుత్వం కేవలం బిఆర్‌ఎస్ పార్టీనే అని అన్నారు.గతంలో కంటే ఇప్పుడు కొనుగోలు కేంద్రాలు ఎంత ఉన్నాయో,ఎన్ని ఉన్నాయో జీవన్‌రెడ్డి ఒక్కసారి చెప్పాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లర్లు ఇబ్బంది పెడితే ప్రతిపక్షాలు మిల్లుల వద్ద ధర్నా చేయాలని,కొనుగోలు కేంద్రాల వద్ద కాదని రైతులను రెచ్చగొట్టడం సరికాదని అన్నారు.34 రోజుల నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా



కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని అకాల వర్షాల వల్ల కొంత ఇబ్బంది కలిగిందని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్మితే తెలంగాణలో పిడి యాక్టు కేసు అమలు చేస్తున్నామని అన్నారు.రైతు పక్షపాతి,సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసే ప్రభుత్వం బిఆర్‌ఎస్ ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎఎంసి డైరెక్టర్ ఆనంద్‌రావు,ఎంపిటిసి దమ్మా మల్లారెడ్డి,ఉప సర్పంచ్ పద్మతిరుపతి,పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి అల్లాల ఆనంద్‌రావు,చల్‌గల్ గ్రామ శాఖ పుదరి శ్రీనివాస్,మహిపాల్,గంగారాం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు

**ఇల్లందకుంట, ప్రభాత వార్త:**



భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ..... భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహోన్నత వ్యక్తి, తన చివరి ఊపిరి వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, నవభారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తి ప్రధాత, ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన మార్గదర్శకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, గుడిశాల పరమేష్, మంకు ఐలయ్య, పైడిపల్లి దేవేందర్, శనిగరపు రాజయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకులు చాతాల మధు, విష్ణు, అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బొంతుపల్లి యాదవ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామ యాదవ సంఘం ఆదివారం గ్రామ సర్పంచ్ చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి సమక్షంలో యాదవ కులస్థులందరూ సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షునిగా ముషికే ఎల్లయ్య, కార్యదర్శిగా బాపు రాజు, డైరెక్టర్లుగా మండల శ్రీనివాస్, సింగారపు రవి, బావు ఐలయ్య, ఐలమ్మ, చేనవేన సరోజన లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని ఎన్నికల అధికారులు శ్రీమతి నిర్మల రెడ్డి, శ్రీమతి కావ్యలు తెలిపారు. కాగా నా ఎన్నికకు రెండవ సారి సహకరించిన యాదవ కులస్థులందరికి అధ్యక్షులు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం ప్రధానార్చకులు, వేద పండితులు శ్రీబాష్యం నవ్యకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పలువురు భక్తులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం శరణ్‌ప్రియ, సింహచలం సుప్రియ, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


## మానసిక వికలాంగునికి యుప్ టివి అధినేత ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో నివాసముంటున్న మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన తమ కుమారుడైన శ్రీరామ్ మానసిక వికలాంగుడుగా పడుతున్న కష్టాన్ని ఇటీవల యుప్ టివి అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి కి వివరించగా వెంటనే స్పందించి ఆయన అనుచరులతో బాధితులకు 5వేల రూపాయలను అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దాసారపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, సంపత్, రమేష్, తిరుపతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర టూరిజం చైర్మన్ సతీమణి

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల తిరుపతి కుమార్తె వివాహం రేపాల రాజ్ కుమార్ తో అదే గ్రామంలో ఆదివారం జరుగగా కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ సతీమణి శ్వేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు పోతరవేన సతీష్, విద్యాసాగర్, రాజు, రాచర్ల రంజీత్, శివాజీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా గ్రామైక్య సంఘ భవనానికి నిధులు మంజూరు

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ మహిళా సంఘ సభ్యుల అభ్యర్థన మేరకు మంత్రి కొప్పుల ఈశ్వర్ మహిళ గ్రామైక్య సంఘ భవన నిర్మాణానికి సిఎంఎస్‌డిఎఫ్ గ్రాంట్ నుండి రూ.5 లక్షలు విలువగల ప్రొసిడింగ్‌ను అందించారు.ఈ సందర్భంగా వివోఏలు ఏదుల కల్పన,గాజుల సరిత,మహిళా సంఘాల సభ్యులు కంబాల లక్ష్మి,గాజుల ఉమ,బండారి గాయత్రి,జక్కుల రాజేశ్వరిలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 24న రాజన్న హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో నిర్వహించే ఇట్టి హుండీ లెక్కింపు ఆలయ అధికారులు, సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొంటారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**వేములవాడ, ప్రభాతవార్త :**



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణం తిప్పాపూర్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, ముడికె చంద్రశేఖర్,కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, నాగుల రవీందర్, మామిడాల శ్రీకాంత్, నాగుల మహేష్, సాజిత్, పులి మల్లేశంగౌడ్, వల్లకొండ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఎరువుల దుకాణాల్లో చందుర్తి సిఐ కిరణ్ కుమార్ ఆదివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాల్లో రసాయనిక ఎరువులను, క్రిమి సంహారక మందులను తనిఖీ చేశారు. అలాగే స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫర్టిలైజర్ యజమానులు నకిలీ విత్తనాలు విక్రయించకూడదని అలాగే విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు కీలక భూమిక పోషించిన శ్రీధర్‌బాబు

**- నేడు మంథనికి వస్తున్న ఎమ్మెల్యే**

**- భారీగా స్వాగత ఏర్పాట్లు చేయనున్న కాంగ్రెస్ శ్రేణులు**

మంథని - ప్రభాతవార్త



కర్నాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసిసి అధిష్టాన వర్గం ఏఐసిసి కార ్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబును కర్నాటక రాష్ట్రంలోని హైదరాబాద్ కర్నాటక ప్రాంతానికి ఇంఛార్జ్‌గా నియ మించగా గత కొద్ది నెలల నుండి అక్కడే ప్రత్యేక దృష్టి సారించి దాదాపు నెల రోజుల నుండి అక్కడే మకాం వేసి తన రాజకీయ చతురతతో వ్యవహారించి కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో శ్రీధర్‌బాబు కీలక భూమిక పోషించి నేడు మంథని నియోజకవర్గమునకు వస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో తనకు కేటాయించిన ప్రాంతంలో ప్రత్యేకంగా సమావేశాలతో పాటు కార్యకర్తల సమావేశాలునిర్వహించి కా ంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సా హాన్ని నింపారు.



అంతకు ముందు రాహూల్‌గాంధీ జోడోయాత్రలో కర్నాటక ప్రాంతంలో జరిగిన సమయంలో శ్రీదర్‌బాబు కీలకపాత్ర పోషించారు. హైద రాబాద్ కర్నాటక ప్రాంతంలో జరిగిన జోడోయాత్ర పూర్తిస్తాయిలో విజయవంతం కావటంతో కాంగ్రెస్ అధిష్టానం శ్రీధర్‌బాబును అభినందించారు. అదే స్పూర్తిగా శాసనసభ ఎన్నికల్లో పార్టీ క్యాడర్‌ను ఒక్కతాటిపైకి తీసుకవచ్చి అధిష్టానం ఎంపికి చేసిన అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. హైదరాబాద్ కర్నాటక ప్రాంతంలో మెజార్టీస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవటంలో కీలక భూమిక పోషించిన శ్రీధర్‌బాబును అధిష్టానం అభినందించింది. అదేవిధంగా కర్నాటక రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు సమయంలో చేసిన ప్రమాణస్వీకారంలో ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, రాహూల్‌గాంధీ, ప్రియాంకగాంధీలతో పాటు శ్రీధర్‌బాబుకు వేదికపైన కూర్చునే అవకాశం ఏఐసిసి కల్పించింది. ఇదిలా ఉండగా ఒక పక్క కర్నాటక ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్న శ్రీధర్‌బాబు తన స్వంత నియోజకవర్గమైన మంథనిపైన దృష్టిసారించిఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమ స్యలపైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉన్నతాధికారులకు,, ప్రభుత్వానికి నివేదికలను పంపిస్తూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించ టంతో తనదైన శైలితో వ్యవహించారు. కాగా నేడు సోమవారం మంథని నియోజకవర్గమునకు వస్తున్నసందర్భంగా నియోజకవర ్గం ప్రారంభ గ్రామమైన కమాన్‌పూర్ మండలం సబితం నుండి మంథని నియోజకవర్గం కేంద్రం వరకు కాంగ్రెస్ శ్రేణులుభారీ స్వాగత ఏర్పాట్ల చేపట్టారు. దీనిలో బాగంగా కాంగ్రెస్‌నాయకులు బైక్‌ర్యాలీలతో పాటు వివిధ రూపంలో స్వాగతం పలుకటానికిఏర్పాట్లు చేసుకున్నారు. ఈ స్వాగత కార ్యక్రమంలో భూపాలపల్లి,పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్‌నాయకులు అధికసంఖ్యలో పాల్గొనే విధంగాఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# ఎన్నికల సమయంలో ఆలోచనతో ఓట్లువేయాలి

**- ధర్మారం ప్రజల ఆలోచన అందరికి ఆదర్శం**

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని రూరల్ - ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రజలు ఆలోచన చేయాలని ఎవరికి ఓట్లువేసే ్త మనం బాగుపడుతాం అనేది ఆలోచించి ఓట్లువేయాలని మంథని మండలం ధర్మారం గ్రామ ప్రజలు చేసి ఆలోచన అందరికి ఆదర్శంగా ఉండాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని గద్దలపల్లి గ్రామపంచాయతీ లోని దర్మారం గ్రామప్రజలు ప్రత్యేక ంగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పుట్ట మదును గెలిపించుకుంటామిన సామూహికంగా ప్రతిజ్ఞ చేసే కార ్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయకపోవటం మూలంగా ఒకే కుటుంబం చేతిలోకి అధికారం పోయిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యే పేదల ఆకలిని, కష్టాలను పట్టించుకోవటం లేదన్నారు. తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం కలి ్పస్తే అనేక అభివృద్ధి పనులు చేసిచూపించటం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల్లో తాను చేసిన సేవలు ప్రజల కళ్లముందు ఉన్నాయని ప్రజలు వీటిని గుర్తించాలన్నారు. ధర్మారం ప్రజలు చూపినసూ ్ఫర్తిని నియోజకవర్గంలోని అని ్న గ్రామాల ప్రజలు చూపాలన్నారు. సర్పంచ్‌గా గెలువాలంటే అభ్యర్తి కుల బలం చూస్తామని అదేవిధంగా ఎమ్మెల్యే అభ్యర్థి విషయంల ఎందుకు చూడటం లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినను ప్రజల మద్యనే ఉన్నానని,



ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పట్టణాలనకు పరిమితమైయ్యాడని ఆయన అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల్లో ఆలోచన చేసి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ మండల అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యా ఉద్యోగాల్లో న్యాయం కోసమే ఎస్సీ వర్గీకరణ

**- జాతి విముక్తి పోరాటంలో మాదిగ యువత ముందుండాలి**

**- ఎంఆర్‌ఎపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




విద్యా ఉద్యోగాల్లో న్యాయమైన వాటా సాధించడం కోసమే ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని పోరాడుతున్నామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందుల నరేష్ మాదిగ హాజరై మాట్లాడారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలను ఒక్క కులమే దోచుకుంటుందని అన్నారు. అందుకే గత డెబ్బై అయిదేళ్ల కాలంలో దళితుల మధ్య సమానత్వం రాలేకపోయిందని అన్నారు. జనాభా ప్రాతిపదికన సమానంగా రిజర్వేషన్లు పంపిణీ చేసే విధానం లేకపోవడం వల్ల ఒక్క కులం మాత్రమే ఎస్సీలలో అభివృద్ధిలోకి వస్తే మిగతా కులాలు వెనుకబడిపోయాయని అన్నారు. అందువల్ల ఎస్సీ రిజర్వేషన్లు అన్ని కులాలకు లభించేలా వర్గీకరణ సూత్రాన్ని అమలు చేయాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగలు రాజీ లేని పోరాటం చేస్తున్నామని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం, మోసం వల్ల లక్ష్య సాధన ఆలస్యమవుతుందని అన్నారు. ఈ పోరాటాన్ని గెలిపించడానికి మాదిగ యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతి గ్రామంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు. అతి త్వరలోనే హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మంది మాదిగలతో పాలకులకు సత్తాను చాటి చెప్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి మంథని సామ్యేల్ మాదిగ, జిల్లా కో ఆర్డినేటర్ అంబాల రాజేందర్ మాదిగ, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి మంద రవి కుమార్ మాదిగ, పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాండ్ర శ్రీనివాస్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి పల్లె బాబు మాదిగ, కాసిపేట రాజయ్య మాదిగ, మంథని మండల అధికార ప్రతినిధి మంథని లింగయ్య మాదిగ, సింగారపు సుధాకర్, అంబాల నరేష్ మాదిగ, సింగారపు అశోక్ తదితరులున్నారు.




## రానున్న ఎన్నికల్లో విజ్జన్న గెలుపు కొరకు కృషి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రానున్న శాసన సభ ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సి న బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు అన్నారు. మున్సి పల్ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం స్థానిక పంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా లేరని, విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని, సుల్తానాబాద్‌లో అభివృద్ధి కుంటుపడిందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి కాలనీలో ఎనో ్న సమస్యలు నెలకొన్న గాని పట్టించుకున్న నాథుడు ఎవరూ లేరని సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేసిన విజ్జన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకొని మన సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మున్సి పల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్, కిషోర్, రాయలింగు, రాజయ్య, రఫీక్, పోశాలు, మోబిన్, రాజమల్లు, శ్రీధర్, మణిదీప్, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అ న్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పట్ట ణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను స్థాపించి భారత దేశ ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించిందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశ ప్రజలు, దేశం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప కుటుంబం అని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, కుమార్ కిషోర్, చింతల రాజు, రాజయ్య తదితరులున్నారు.

## దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని కాంగ్రెస్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళి అర్పించారు. దేశంలో సాంకేతిక విప్లవం రాజీవ్ గాంధీ చలువతోనేనని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూషణవేన రమేష్ గౌడ్, తాడూరి శ్రీమాన్, దొడ్డుపల్లి జగదీష్, సంపత్, తూముల సు భాష్, తుల మనోహర్ రావు, వేముల రాజు, పూదరి చంద్రశేఖర్, సయ్యద్ మస్రత్, బండారి సునీల్ గౌడ్, నాంసాని శ్రీనివాస్, హకీం, మేరాజ్ మసూద్, అక్బర్ అలీ, ఖాజా, మునీర్, రహూఫ్ ఉల్లా ఖాన్ తదితరులున్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్థంతిని పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను స్థాపించి భారత దేశ ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందించిందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశ ప్రజలు, దేశం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప కుటుంబం అని అన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని, ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, పన్నాల రాములు, కుమార్ కిషోర్, చింతల రాజు, రాజయ్య తదితరులున్నారు.

## రానున్న ఎన్నికల్లో విజ్జన్న గెలుపు కొరకు కృషి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రానున్న శాసన సభ ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా లేరని, విచ్చలవిడిగా అవినీతి జరుగుతుందని, సుల్తానాబాద్‌లో అభివృద్ధి కుంటుపడిందని, ఎవరికి వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి కాలనీలో ఎనో న్న సమస్యలు నెలకొన్న గాని పట్టించుకున్న నాథుడు ఎవరూ లేరని సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేసిన విజ్జన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకొని మన సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్, కిషోర్, రాయలింగు, రాజయ్య, రఫీక్, పోశాలు, మోబిన్, రాజమల్లు, శ్రీధర్, మణిదీప్, కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

## పేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణాలకు పట్టాలు ఇవ్వాలి

**- ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



పేదలకు ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణాలకు పట్టాలు ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మాలెం మధు డిమాండ్ చేశారు. గోదావరిఖని గంగానగర్‌లోని రెడ్డి కాలనీలో జరుగుతున్న సిపిఎం భూ పోరాటానికి ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున ఆయన ఆదివారం మద్దతు పలికి పోరాటంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మాలెం మల్లేశం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రిక్షా కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, ఎన్టీపీసీ, రామగుండం గుట్ట తదితర ప్రాంతాల్లో పేదల కోసం ఉచితంగా ఇండ్లకు పట్టాలు ఇప్పించారని గుర్తు చేశారు. ఆయనను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఇక్కడి ప్రజలకు ఆయన కుమారుడిగా రక్తం చిందించైనా పేదలకు న్యాయం జరిగేలా పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో ఇరుకుల్ల రాజేష్, ముఖేష్, రిషి, దాసరి రాజేందర్, బాలు, మల్లికార్జున్ తదితరులున్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేది ఎప్పుడు

**- దళిత జర్నలిస్టులకు దళిత బంధు అమలు చేయాలి**

**- ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈదునూరి ప్రేమ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఈదునూరి ప్రేమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2014 ఎన్నికల హామీ అయిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పటికీ ఇవ్వడం లేదని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమయపాలన లేకుండా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేస్తూ, సమస్యలను ప్రజా సమస్యలను వెలికి తీస్తున్న జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూడటం తగదని, రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఇండ్ల స్థలాలు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు మాటలకే, ప్రకటనలకే పరిమితం అయ్యారు తప్పా అమలు చేయడంలో విఫలం అయ్యారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలె, దళిత జర్నలిస్టులకు దళిత బంధు అమలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, అందరికీ హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో జాప్యం తగదని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించే దిశగా స్థానిక ఎమ్మెల్యే దాసరి దాసరి మనోహర్ రెడ్డి కృషి చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో జర్నలిస్ట్ భవన్‌ను నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# పేద ప్రజల ఆరాధ్య దైవం పెంట రాజేష్

**- జిల్లా కేంద్రంలో నిత్య అన్నదానం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తనదైన శైలిలో సమాజ సేవ చేస్తూ అనాథలకు, అభాగ్యులకు అండగా ఉంటున్న డాక్టరేట్ గ్రహీత పెంట రాజేష్ కార్పొరేటర్‌గా బిఆర్ఎస్ అభివృద్ధి కోసం తనదైన శైలిలో పని చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పేద ప్రజలకు పెద్దన్నగా మారారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెళ్లిళ్లు చేసుకోవడానికి స్తోమత లేని వ్యక్తుల కుటుంబాల్లో కుటుంబ పెద్దగా మారారు. పుస్తెలు, మట్టెలు ఇవ్వడమే కాకుండా సొంత ఖర్చుతో సామూహిక వివాహాలు జరిపించి, పేద ప్రజల పాలిట పెంట రాజేష్ పెన్నిధిగా మారారు అనడంలో సందేహం లేదు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో వివాహాలను పనెంట రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించడమే కాకుండా స్వయంగా ఆయన సొంత ఖర్చుతో వారికి కావాల్సిన సదుపాయాలు అన్నింటిని ఏర్పాటు చేసి పెళ్లిళ్లు చేసుకున్న నూతన వధూవరులకు కుటుంబ సభ్యునిగా మారి వారి కుటుంబంలో పెద్దన్న పాత్ర పోషించారు అనడంలో సందేహం లేదు. ఒకే కుటుంబంలో పుట్టిన అన్నదమ్ములు నేటి సమాజంలో తన తమ్ముడు చెల్లెళ్ల పెళ్లిళ్లకు సహకరించని ఈ రోజుల్లో పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెంట రాజేష్ సామూహిక వివాహాలు జరిపించి, వారి కుటుంబాల్లో సంతోషం నింపుతున్నారు. పెంట రాజేష్ లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఇలాంటి వారిని పలువురు ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కులాంతర వివాహం చేసుకున్న వారిని ప్రభుత్వ ప్రోత్సహించాలి

**- సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కుల రహిత సమాజ స్థాపనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరింత కృషి చేయాలని, దేశంలోనే తొలిసారిగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరిట సచివాలయం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, అంతేగాకుండా సచివాలయం ముందు బాబా సాహేబ్ అంబేద్కర్ అతి పెద్ద విగ్రహాన్ని జ్ఞాన విగ్రహంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠించడం అభినందనీయమని, అదేవిధంగా కులాంతర వివాహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సమించాలని, అన్ని విధాల వారికి రక్షణతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఐ నగర షహాయ కార్యదర్శి మద్దెల దినేష్ ఒక ప్రకటనలో కోరారు. వివాహం చేసుకున్న జంటలకు ఆర్థిక తోడ్పాటుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన దళిత బంధు, డబుల్ బెడ్ రూం, మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇచ్చి, ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహకంగా అందిస్తున్న 2.50లక్షల రూపాయలను 5లక్షల వరకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మూడేళ్ల కాల వ్యవధిలో కాకుండా ఏడాది లోపే వారి ఖాతాలో డబ్బులు జమా చేయాలని కోరారు. కులాంతర వివాహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వివాహాలు చేసుకున్న జంటలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించే చట్టాన్ని అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పథకాలు వారికి అమలు పరచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొన్న రామగుండం టిడిపి నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



హైదరాబాద్‌లో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి టిడి జనార్దన్ అధ్యక్షతన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో రామగుండం నియోజక వర్గం నుంచి టిడిపి, టిఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, ముదిగంటి దామోదర్ రెడ్డి, సుందిళ్ల స్వామితోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

## లింగాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరచండి

**- సింగరేణి డైరెక్టర్‌కు జడ్పిటిసి వినతి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ కింద సర్వం కోల్పోయిన లింగాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పరచాలని సంస్థ డైరెక్టర్ ఎన్‌వికె శ్రీనివాస్‌కు జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామాన్ని నివారణ ప్రణాళిక, సహజ, సమాజ వనరుల పెంపుదల ప్రణాళిక కింద అభివృద్ధి చేయాలని ఈ వినతి ద్వారా సింగరేణి డైరెక్టర్‌ను జడ్పిటిసి కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ లింగాపూర్ గ్రామ అభివృద్ధికి సింగరేణి నుంచి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేసినట్లు జడ్పిటిసి తెలిపారు.



# వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

## - వెలమ సంక్షేమ మండల అభివృద్ధికి కృషి చేయాలి
## - వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు బియ్యాల కొండల్‌రావు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని నాయినివారి పల్లె గ్రామంలో వెలమ సంక్షేమ మండలి సభ్యులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు వెలమ సంఘం అభివృద్ధి కోసం, ఆర్థికంగా వెనకబడ్డ పేద వెలమల కోసం ఇందులో చర్చించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బియ్యాల కొండల్‌రావు మాట్లాడుతూ వెలమ సంఘం అభ్యున్నతికి ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. సంఘం అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ప్రతిఒక్కరూ తెలియజేయాలన్నారు. పేద వెలమలు



ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తామన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, దాండియా ఆటలు ప్రతిఒక్కరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు బియ్యాల కొండల్‌రావు, వైస్ ప్రెసిడెంట్ పాపారావు, ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్‌రావు, ట్రెజరర్ నాయిని మనోహర్‌రావు, గోపాలరావు, జగన్మోహన్‌రావు, ప్రకాష్‌రావు, నాయిని రవీందర్‌రావు, నాయిని గోపాల్‌రావు, ప్రభాకర్‌రావులతో పాటు 300 మంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి జర్నలిస్ట్ కొండ్ర సుకుమార్ గౌడ్,తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు కొండ్ర వెంకన్న గార్ల మాతృమూర్తి కొండ్ర రాజమ్మ ఇటీవల అనారోగ్య కారణం తో స్వర్గస్తులైన సందర్భంగా వారి కుటుంబాన్ని మాజి జెడ్పీటీసి గంట వెంకటరమణారెడ్డి,స్థానిక ఎంపిటిసి మారగోని కరుణ కుమారస్వామి,నాయకులు బేతు కుమార్,బూరుగు రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా కొండ్ర రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకి భారి బైక్‌ర్యాలి తో ఘన స్వాగతం పలికే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## -రామగిరి కాంగ్రెస్ శ్రేణులు

*రామగిరి-ప్రభాతవార్త*

రేపు(22-05-23)న సోమవారం సాయంత్రం జరగబోయే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి భారి బైక్ ర్యాలి తో ఘన స్వాగతం పలికే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామగిరి కాంగ్రెస్ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఇంచార్జిగా వ్యవహరించి కర్ణాటక



రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి అనంతరం మంథనికి వస్తున్న సందర్భంగా శ్రీధర్ బాబు కి భారి ఎత్తున ఘన స్వాగతం పలికేందుకు కమాన్‌పూర్ మండలం సబ్బితం నుండి మంథని అంబేద్కర్ చౌరస్తా వరకు మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలితో స్వాగత కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పార్టి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రామగిరి కాంగ్రెస్ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎంపీటీసీ వెంకట్‌రావు ఔదార్యం...

## - పేదింటి ఆడబిడ్డకు పుస్తె, మట్టెలు అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన పరకాల శ్రీనివాస్ లతల కూతురు అక్షయ వివాహానికి ఎంపిటిసి వెంకట్‌రావు ఆదివారం పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డకు సాయం అందించడం సంతోషంగా ఉంద న్నారు. అనంతరం ఎంపిటిసి వెంకట్‌రావుకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జెఎన్‌టియుహెచ్ లో మెదటిరోజు ప్రశాంతంగా జరిగిన ఏఇఇ ఆన్‌లైన్ పరీక్ష

*రామగిరి-ప్రభాతవార్త*

మంథని జెఎన్‌టియుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే ఏఇఇ ఆన్‌లైన్ పరీక్ష మెదటిరోజైనా ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.రెండు సెషన్స్ లో జరిగిన పరీక్షల్లో 120 మందికి గాను 97 మంది హాజరైనారని,23 మంది గైర్హాజరైనట్టు కళాశాల వైస్ ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు.అభ్యర్థులు సకాలంలో హాజరైనారని,ఏ ఒక్కరూ కూడా ఆలస్యంగా రాకపోవడంతో వెనక్కి పంపించలేదన్నారు.పరీక్షల అబ్జర్వర్ గా డిప్యూటి ఎంఆర్ఒ రాకేష్ వ్యవహరించారు.విద్యుత్తు డిపార్టుమెంటుకు చెందిన అధికారులు కరెంటుకు ఎలాంటి



అంతరాయం కలుగకుండా పర్యవేక్షణ చేశారని,రామగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బంధోబస్తు నిర్వహించారని తెలిపారు.

# భాదితుల పట్ల ఎంపిటిసి ఔదార్యం

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*



మేటిచందాపురం అకాల వర్షాలకు నేలమట్టమైన ఇళ్ల భాదితులను ఓదార్చి నిత్యావసర సరుకులు, బియ్యాన్ని, కూరగాయలు గ్రామ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ తక్షణ సహాయం కింద ఆదివారం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తక్షణం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో భాదితులకు పక్కా ఇళ్ల నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాదితులలో చలిచీమల వజ్రమ్మ ఇళ్ల కూలి పోయిన ఘటనలో గాయపడడంతో వెంటనే ఆమె ఆసుపత్రికి తరలించారు. ప్రకృతి ప్రభావాన్ని ఒర్చుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. భాదితులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట గ్రామ పెద్దలు లఫంగి భిక్షం, ఏర్పుల యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*నల్లగొండ టౌన్, మే 21 ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక విటి కాలనీలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొని యాడారు. రాజీవ్ గాంధీ ఆశ యాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మళ్ల మోహన్‌రెడ్డి, గాలి నాగరాజు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చర్లగూడ గ్రామస్తులకు ఆర్అండ్ఆర్ చెక్కుల పంపిణీ

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*

శివన్నగూడ(చర్లగూడ రిజర్వాయర్ ముంపు భాదితులకు) చర్లగూడ భాదితులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన చెక్కులను నేడు అంద జేస్తున్నట్లు తహసీల్దార్ దేవులపల్లిత వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని 234 మంది నిర్వాసితులకు ఈ చెక్కులను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులంతా మండల కేంద్రంలోని విజయ గార్డెన్‌లో జరిగే చెక్కుల పంపిణీకి హాజరు కావాలని కోరారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*మర్రిగూడ, మే 21 ప్రభాతవార్త*

రాజీవ్ గాంధీ ఆశయసాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముగ్దం నర్సింహగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ మేకల జగన్‌మోహన్‌రెడ్డి, పానుగోటి విజయరావు, అనిల్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, గుమ్మకొండ రఘునందన్‌రెడ్డి, మాదగోని కృష్ణయ్య, కారంగు నర్సింహగౌడ్, జీవన్, నాగార్జున, పంతంగి సుధాకర్, రామ్‌రెడ్డి, లఫంగి యాదయ్య, రవీందర్‌రెడ్డి, కాటగోని కృష్ణయ్య, దాసరి నరసింహ, సత్తయ్య, మల్లయ్య, సురిగి రమేష్, కారింగ దేవేందర్, వెంకటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న వీవోఏల సమ్మె

*నాంపల్లి, మే 21 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీవోఏలు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 34వ రోజు కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 34 రోజులుగా సమ్మె చేస్తున్నా కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని సంఘం నాయకులు పేర్కొంటున్నారు. నెలకు కనీస వేతనం రూ. 26 వేలు, రూ. 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని సెర్ప్ నుండి ఐడి కార్డులు అందించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె చేస్తున్నా కనీసం ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు సైదాబేగం, ఫర్హాన, సంతోష, శ్రీలత, జానకి, కళ్యాణి, లక్ష్మమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి డిండిలో ఘనస్వాగతం

*డిండి, మే 21 ప్రభాతవార్త*

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్లమెంట్ ప్రభాస్ యోజన కార్యక్రమం కింద రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ మహేంద్రనాథ్ పాండే ఆదివారం డిండి మండలకేంద్రానికి చేరుకున్నారు. ఈసందర్భంగా పలువురు బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాగతం పలికిన వారిలో బిజెపి జిల్లా నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, దేవరకొండ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, జిల్లా నాయకులు లాలునాయక్, కళ్యాణ్‌నాయక్, సింకార్ సైదా, గాయాల రాఘవేందర్, వావిళ్ల అంజి పాల్గొన్నారు.


## ఘనంగా వడ్త్య దేవేందర్ జన్మదిన వేడుకలు

చింతపల్లి,21మే,ప్రభాతవార్త:

దేవరకొండ మాజి మున్సిపల్ చైర్మన్, విడిఆర్ వ్యవస్థాపకులు వడ్త్య దేవేందర్ నాయక్ జన్మదిన వేడుకలు దేవేందరన్న యువసేన ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా బాణా సంచాకాల్చిసంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండలంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో బియ్యం,పండ్లు, బ్రెడ్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవేందరన్న యువసేన నాయకులు చింతకుంట్ల రాకేష్ , పలువురు యువకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ,ప్రజా సేవకై తరించే దేవేందర్‌నాయక్ రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అజార్, ఫయాజ్, షబ్బీర్,ఎమ్మార్పిఎస్ నాయకులు ఎర్ర జగన్, వెంకటయ్య, ఆవుల రమేష్, ఆవుల ప్రభాకర్, మునగాల అశోక్ చారి, కోనేరెడ్డి సోమలింగం, అనిల్, నరేష్, యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

చండూరు,21మే,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలోగల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ అధ్యక్షుడు వడ్డేపల్లి బాస్కర్, కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చివరి ఊపిరి ఉన్నంతవరకూ దేశ సేవ చేశాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నక్కపోతు ముత్తయ్య ,ఇరిగి శంకర్ మహ్మద్ ఫకీర్, బురకల భిక్షం, దోమలపల్లి జంగయ్య, కల్లెద మారయ్య, సాగర్‌రెడ్డి, గండు వెంకట్‌గౌడ్, సయ్యద్ జావిద్, వంగూరి యాదయ్య, అనంత నరసింహ, పంగ రామకృష్ణ,ఎరుకల శ్రీనివాస్, చొప్పరి లింగయ్య, బొమ్మకంటి శేఖర్, ఆవుల అశోక్, మహ్మద్ జున్ను, సోము లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఐటి రంగంలో అగ్రగామిగా నిలిపిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

నేరేడుచర్లటౌన్ మే 21 ప్రభాతవార్త



భారతదేశాన్ని ఐటిరంగంలో అగ్రగామిగా నిలిపిన ఘనత దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీదేనని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో భారతరత్న, మాజీప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ యువతకు రాజీవ్‌గాంధీ ఆదర్శమని, ఆయన స్ఫూర్తితో యువత దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చప్పిడి నాగిరెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాశ్, సహకార సంఘం డైరెక్టర్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాంపెల్లి వెంకటరెడ్డి, రాచకొండ అజయ్, ఖాదర్, జమిలి వెంకటేశ్వర్లు, మచ్చ శ్రీను, నూకల రవీందర్‌రెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, రామకృష్ణ, సోమయ్య, శ్రీరాములు, వీరబాబు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

త్రిపురారం,21మే,ప్రభాతవార్త:



భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని,ఆయన స్పూర్తితో నేటి యువత పని చేయాలని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్‌పిటిసి ధనావత్‌భారతిలు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ బాస్కర్ నాయక్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టిన రాజీవ్‌గాంధీ73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల బలోపేతం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ స్వరాజ్యంవైపు దారి చూపిన దార్శనికుడన్నారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆలంపల్లి జానయ్య పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి సైదులు, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, అనుముల వెంకట్‌రెడ్డి, పిల్లి.శ్రీనివాస్, చిలుముల శ్రీను, వెంకట్‌రామ్ నాయక్, సైదానాయక్, ఉషా నాయక్,కిషన్ నాయక్ ,రామకృష్ణ,వెంకటరమణారెడ్డి, పోలగాని సైదులు గౌడ్, రాజారామ్ సింగ్, కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం,21మే,ప్రభాతవార్త:

మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందగోరే అభ్యర్థులు ఈ నెల 25న దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు. ఆదివారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ గత విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఇంటర్ ప్రథమసంవత్సరంలో ఎంపిసి 40,బైపిసి40,సీఈసి 40,ఎంఈసి40సీట్లు ఉన్నాయని,అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో మోడల్‌స్కూల్ సొసైటీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ మే 21 ప్రభాతవార్త

ఈనెల 22న హైద్రాబాద్‌లో జరిగే ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికిసూర్యాపేట జిల్లా ముదిరాజులందరు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యామిని వీరయ్య ఆదివారం కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్ సహకారంతో చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్ ఈనెల 22న సోమవారం 10గంటలకు హైద్రాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్ మత్స్యభవన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నందున ప్రతిఒక్కరు హాజరు కావాలని కోరారు.

## రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించిన దైద రవీందర్

నకిరేకల్, మే 21, ప్రభాతవార్త:

నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరోలు ఉపేందర్‌రెడ్డి, యం.డి. యూసుఫ్ యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటపాక సతీష్ నర్సింగ్, మహేష్‌గౌడ్, పందిరి సతీష్, వంటపాక నక్షత్, చెరుకుపల్లి సైదులు, నల్లగొండ మహేష్, శ్రవణం సురేష్, నవీన్, మధు, పశుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు

నకిరేకల్, మే 21, ప్రభాతవార్త:

నల్లగొండలోని పోలీస్ ఆడిటోరియంలో నిర్వహించిన తన ఆత్మీయులు బోయినపల్లి మోహన్‌రావు సావిత్రి గార్ల కూతురు మౌనిక వివాహ వేడుకల్లో నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంగలపల్లి ఉపసర్పంచ్ చింతల శ్రీను, ఎస్‌యంసి చైర్మన్, గునగంటి సురేష్, ఎస్సీ సెల్ మండల నాయకులు బొల్లెద్దు లక్ష్మయ్య, దొంగల మల్లయ్య, తుమ్మల నగేష్, పుట్ట సైదులు, పూల సుదాకర్, షేక్ మున్నీర్, మరియు బిఆర్ఎస్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

కేతేపల్లి, మే 21, ప్రభాతవార్త ప్రతినిధి :

రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. భారతదేశంలో ఐటి రంగానికి మార్గదర్శికగా తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కొరకు అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడు తన చివరి రక్తపు బొట్టు వరకు దేశానికి అంకితం చేసిన త్యాగశీలి రాజీవ్ గాంధీ ఘన నివాళి అర్పించారు. ఇందులో పాల్గొన్న వారు ఎండి యూసుఫ్, జానీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మైనార్టీ విభాగం అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుల్లయ్య జిలనఅల కార్యదర్శి బయ్య ముత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, బిసి మండల నాయకులు కేతేపల్లి గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చండూరు,21మే,ప్రభాతవార్త:



చండూరు పట్టణంలోని గాంధీజీ పాఠశాల 1994-95 కు చెందిన విద్యార్థులు ఆదివారం గీతా విద్యాలయం ఆవరణలో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి లింగారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. అదేవిదంగా కావలి ఆంజనేయులు, వెంకట్‌రెడ్డిలను సన్మానించారు. అనంతరం విద్యార్థులందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనందాలు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతా విద్యాలయ కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి, పూర్వ విద్యార్థులు జరీగల వెంకన్న, గంట సత్యనారాయణ, కారింగ్ రాజు, సంకబుడ్డి భిక్షం, బొమ్మకంటి నరసింహ, వెంకట్‌రెడ్డి, తేలుకుంట సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం

చింతపల్లి,21మే,ప్రభాతవార్త:

చింతపల్లి శ్రీ సాయి సన్నిధి వెలిసి 16 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగఆ సాయి సన్నిధిలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలలో భాగంగా ఆదివారం దంపతులచే సామూహిక గోపూజ మహోత్సవం నిర్వహించి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి సాయి దివ్య కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సహిత సుబ్రహ్మణేశ్వర మూలమంత్రవహనం, నీరాజనం,మంత్రపుష్పం, సాయిమాపాసన, ఆవరణ సహిత సాయినాధ, దత్తాత్రేయ సరస్వతి దేవత, మూలమంత్ర హవనములు, అష్టోత్తర, శతకలశావాహన, నిత్య బలిహరణ, రాజోపచారాలు, మహామంత్ర పుష్పం తదితర పూజా కార్యక్రమాలు



నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాంబమూర్తి భగవతార్ హైద్రాబాద్ వారిచే సాయిలీలలు హరికథా గానం కార్యక్రమం నిర్వహించారు.

# ప్రణీత్ స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలి

*అలగడప(మిర్యాలగూడరూరల్), మే 21 ప్రభాతవార్త*

తనకున్న పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సహం చదువు కొనసాగిస్తూనే తన అభిరుచికి అనువైన అటలో రాణించి తన 15వ ఏటనే చదరంగ(చెస్) అటలో జాతీయస్థాయి గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించిన ఉప్పల ప్రణీత్ స్ఫూర్తితో నేటి యువత క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. జాతీయస్థాయిలోన చదరంగం క్రీడల్లో గ్రాండ్ మాస్టర్ హోదాను దక్కించుకున్న ప్రణీత్‌ను అదివారం అయన స్వగ్రామం మిర్యాలగూడ మండలం అలగడపలో ఘనంగా సన్మానించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రణిత్‌ని గజమాల, పూలమాల శాలువాలతో సత్కరిచి గొప్ప పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్‌ధనలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడైన ప్రణీత్ ఉమ్మడి జిల్లాలోని తన 15 ఏటనే గ్రాండ్‌మాస్టర్ పీఠాన్ని దక్కించుకోవడం అభినందనీయమన్నారు. 2022లో 2400 పాయింట్లు అంతర్జాతీయ మాస్టర్‌గా, ప్రస్తుతం 2500 పాయింట్లతో గ్రాండ్ మాస్టర్‌గా అవతరించిన ప్రణీత్ తన రెండున్నర ఏళ్ల వయస్సులోనే ప్రపంచ పటంలోని దేశాలు, రాష్ట్రాలు, రాజధానాల వివరాలతో పాటు భగవద్గీత శ్లోకాలు కంఠత చెప్పారన్నారు. అతనిలో దాగి ఉన్న సృజన్మాతకతను వెలికి తీసేందుకు ప్రభుత్వ ఉద్యోగులైన తల్లిదండ్రులు ఎన్నో ప్రయాసాలకోర్చి వారి సహకారంతో నిత్య సాధన చేసి 2700 పాయింట్లతో సూపర్ గ్రాండ్‌మాస్టర్‌ను సాధించడంతో పాటు చెస్ దిగ్గజం విశ్వనాథన్ అనంద్ స్థానాన్ని తెలంగాణ నుండి భర్తీ చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. జాతీయస్థాయిలో మన సొంత ఊరు అలగడప పేరును జాతీయస్థాయిలో నిలిపిన ప్రణీత్‌ను పలువురు అభినందించి మిఠాయిలు తినిపించి ప్రోత్సాహించారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మహిళ కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోన రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకళ సరళహన్మంతరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఅర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, చిట్టిబాబునాయక్, గడగోజు ఏడుకొండల్, పలువురు సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలను తీర్చిన ప్రాజెక్టు వద్దనే వేడుకలు

## కోమటిరెడ్డి కల నేరివేరిన వేళ.....

## జన్మదిన వేడుకలకు సర్వ సిద్ధం చేస్తున్న నాయకులు

*నార్కట్‌పల్లి, మే 21 ప్రభాతవార్త*

తన చిరకాలవాంఛగా రైతుల మరియు ప్రజల ఇక్కట్లను తగ్గించడానికి తన ఊపిరి చివరి వరకు పోరాడుతానని ప్రజలకు హామీ ఇచ్చిన భువనగిరి పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ ను ఒప్పించి శంకుస్థాపన చేసిన బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు పూర్తయి వారి కష్టాలు తొలగడంతో తన చిరకాల కల తీరడంతో ఆనందోత్సాహాలతో నదీమతల్లికి పూజలు చేసి అక్కడే అందరి సమక్షంలో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.కోమటిరెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఈ నెల 23 న ఆయన 60వ పుట్టిన రోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో ఉత్సాహం నింపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి సమీక్షిస్తున్నారు.దాదాపు 30000 మంది నాయకులు, కార్యకర్తల సమక్షంలో వేడుకలు జరిగేలా ఏర్పాటు చేస్తున్నారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో ఈ సభ ప్రాముఖ్యత సంతరించుకోనున్నది.ప్రాజెక్టు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆయన హైద్రాబదునుండి నార్కట్‌పల్లికి చేరుకున్న తరువాత దాదాపు 5 వేల ద్విచక్రవాహనాలతో భారీ ర్యాలీని రిజర్వాయర్ వరకు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు చేసిన తరువాత సభాప్రాంగణానికి చేరుకుని కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని నాయకులంతా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.




# జాతరకు ముస్తాబైన మహిషాసురమర్దిని ఆలయం

## - పెద్ద ఎత్తున తరలి రానున్న భక్తులు- తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు

*అడవిదేవులపల్లి మే 21 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో కొలువైన మహిషాసురమర్దిని కనకదుర్గమ్మవారి ఆలయం జాతరప్రారంభానికి ముస్తాబైంది. భక్తులు కోరిన కోర్కెలు తీరే్చ ఆరాధ్యదైవంగా భావించే కనకదుర్గమ్మవారి ఆలయం పునః ప్రతిష్టతో నూతన శోభను సంతరించుకుంది. జాతరకు ఆలయ కమిటి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పలువురిని ఆకట్టుకుంది. ఈ జాతరకు మ ండలపరిధి నుండే కాకుండా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి, ఇతర జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి రానున్నారు. భక్తకోటి కోర్కెలు తీర్చే కల్పవల్లి, అడవిదేవులపల్లి గ్రామం కనకదుర్గ అమ్మవారి జాతర ఈ నెల 21 నుండి 29వరకు అత్యంత వైభవంగా జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ప్రతి సంవత్సరం మే చివరి వారం లో అమ్మవారి జాతరను నిర్వహిస్తారు. ఈ సంవత్సరం పునః ప్రతిష్ట తర్వాత జాతరను నిర్వహిస్తుండటంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. కనకదుర్గమ్మ జాతర సంబరాలు మైదలైనాయి. ఈ జాతర ఉత్సవాలు ఈనెల 21న బియ్యంకోల, 22న పుట్టను, 23న పుట్టబంగారు, 24న జలబిందెలు, 25న సిరిమాను ఊరేగింపు, 26న కుంకుమబండ్లు, 27న దుర్గమ్మబలి, 28న ఈదమ్మబలి, 29న దీవెన బండారి వంటి కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహిస్తారు. పెద్ద ఎత్తున జరిగే కనకదుర్గమ్మవారి జాతర ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొ ని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



# నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

## - బిఎస్‌పి జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్

*నేరేడుచర్లటౌన్ మే 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని బహుజన్ సమా జ్ పార్టీ సూర్యపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలో ప్రభుత్వ స్థ లంలో గుడిసెలు వేసి ఆక్రమించిన వారికి మద్దతు తెలిపిన సందర్బంగా మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు కావాలని గత మూడు రోజులుగా దీక్షలు చేస్తున్న నిరుపేదలవైపు కన్నెత్తి చూడలేదని అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు అన్యా క్రాంతమవుతునా న్నయన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న ప్రజలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపంగు ఉపేందర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు బొల్లగాని సుబ్బుగౌడ్, నరసి ంహారావు, హుస్సేన్, మెరుగు మట్టపల్లి, వాసా కరుణాకర్ తదితరులు పాల్గొనా న్నరు.

# రూ. 100 కోట్ల నిధులు మంజూరుకు సీఎం కెసిఆర్‌కు వినతి

*కోదాడ రూరల్, మే 21 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ. 100 కోట్లు మంజూరు చేయాలని సీఎం కెసిఆర్‌ను కోరినట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ అభివృద్ధిప్రధాత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుండి మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి, కోదాడ పెద్ద చెరువు మినీ ట్యాంకు బండ్ అభివృద్ధికి, నియోజకవర్గంలోని పలు పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

*చింతపల్లి,21మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు ఆదివారం అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి పిర్యాదు చేశారు. వివరాల ప్రకారం కొండమల్లేల్లి సంతనుండి హైద్రాబాద్‌కు అశోక్ లేలాండ్

వాహనాలలో 7 ఆవులు, 1 కోడెదూడను ఒకదానిపై ఒకటివేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌లకు అప్పగించినట్లు బజరంగ్‌దళ్ నాయకులు తెలిపారు. వారి పిర్యాదు మేరకు వాహనాన్ని స్వాధీన పరుచుకుని గోవులను గురునానక్ గోశాల వెల్దాండాకు పంపి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో సోమరాజ్ ప్రదీప్‌కుమార్, గజ్జ అభినవ్‌గౌడ్, కంచుకట్ల వినోద్,శ్రవణ్ ,బాస్కర్,సాయి, గొడుగు శ్రీను , వెన్నం శేఖర్, రాజు, నరేష్, వెంకటేష్‌లు ఉన్నారు.

# సర్కార్ దవాఖాన.. స్వీపర్ చికిత్స




- డాక్టర్‌గా అవతారమెత్తిన స్వీపర్ - గాయాలపాలైనా దంపతులకు ప్రథమ చికిత్స
- ఆదివారం పత్తా లేని వైద్య సిబ్బంది
- పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** సర్కారు దవాఖానలో ఇరువై నాలుగు గంటలు మెరుగైనా వైద్య సేవలందించడంతో పాటు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందిస్తున్నామని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం క్షతగాత్రులకు అలాంటి వైద్య సేవలు అందడం లేదు. ఆదివారం అయితే చాలు పత్తా లేకండా వైద్య సిబ్బంది పోతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ ఎల్లవ్వ డాక్టర్‌గా అవతారమెత్తి, ప్రమాదంలో గాయపడ్డ దంపతులకు ప్రథమ చికిత్స అందించారు. చందుర్తి మండలం ఎనగంటి గ్రామానికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనం పై కోనరావుపేట మండల కేంద్రంలోని తమ బంధువుల ఇంటికి వెళ్లుతున్న సమయంలో బస్టాండ్ ప్రాంతంలో బాలుడు అడ్డు రావడంతో అదుపు తప్పి వాహనం పై ఉన్న దంపతులు కిందపడి గాయాలపాలయ్యారు. దీంతో సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం పూట చికిత్స కోసం స్థానికులు తీసుకెళ్లారు. కాగా అప్పటికి ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది ఎవరూ లేకపోవడంతో స్వీపర్ ఎల్లవ్వ డాక్టర్ పాత్రపోషించింది. గాయాలు అయిన బాధితులకు ప్రథమ చికిత్స గా అందించింది. గాయాలు అయినచోట అయోడిన్ పూసి, వైద్య సేలందించింది. కాగా ఇదంతా స్థానికులు సెల్‌ఫోన్‌లో తీసి విలేకర్లకు పంపించారు. నిత్యం



వైద్యులు,వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం అయితే చాలు మరింత అధ్వాన్నంగా తయారైందని అంటున్నారు. అత్యవసర సేవలు అందించాల్సి ఉన్న వైద్య సిబ్బంది అందుబాటులో లేకుండా ఉన్నారని, పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. అందుబాటులో వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకోని, ఇరువై నాలుగు గంటలు వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో భక్తుల సందడి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం ఆదివారం రోజు భక్తులతో కిటకిటలాడింది. సెలవు రోజు కావడంతో పాటుగా విద్యార్థులు శ్రీ స్వామివారి భక్తులు వేద ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున కొండపైకి తరలివచ్చారు. అనేక మంది ప్రముఖులు కూడా వచ్చి స్వామివారిని తరలించుకున్నారు. దీంతో ఆలయంలో ఉదయం 11 గంటల వరకు రద్దీ నెలకొన్నది. కాగా శ్రీ స్వామివారిని కొండగట్టు ఆలయ ఈవో డిప్యూటి కమిషనర్ టంకశాల వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్, రామకృష్ణ వారికి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలని అందించి సత్కరించారు. అంతేకాకుండా సిద్దిపేట సిపి శ్వేత కూడా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్, మల్యాల ఎస్ఐ చిరంజీవి పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

- సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో కన్నుల పండుగగా నిర్వహించాలని జిఎం చింతల శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఆదివారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రన్, జిఎం కార్యాలయం వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి మాల ఆవిష్కరణ, జిఎం కార్యాలయంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు ఒటాయని, అధికారులకు సూచించిన ఏర్పాటు పనులను త్వరితగతిన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాంమోహన్, ఏరియా ఇంజనీర్ రాంమ్మూర్తి, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ, డిజిఎంలు నవీన్, మదన్ మోహన్, ఆంజనేయులు, అభిలాష్, బాలసుబ్రహ్మణ్యం, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, బంగారు సారంగపాణి తదితరులున్నారు.

## పేద ముస్లింల ఇండ్లు కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- సర్దార్ రవీందర్ సింగ్ చైర్మన్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రేకుర్తిలో బుల్డోజర్‌తో పేద ముస్లింల ఇళ్లను జరీనా నగర్, మొహసీన నగర్‌లో సర్వే నెంబర్ 1984లో కూల్చిన పేద ముస్లిం బాధితులు ఆదివారం రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌ను కలిసి తమ గోడును వివరాలు పూర్తిగా వివరించారు. వారు భూమికి సంబంధించిన ఇంటి పత్రాలను, ఆన్‌లైన్ ఇంటి నెంబర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ.. కరీంనగర్‌లో రేకుర్తిలో పేద ముస్లింల ఇండ్లు ఎలా కూల్చి వేశారని ఇందులో పేద ముస్లింలు ఇళ్లను కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. ఈ సర్వే నెంబర్‌లో ముస్లింలతోపాటు ఇతర వర్గాల వారు కూడ నివాసం ఉటున్నారని వారు అన్నారు. ఇదే స్థలంలో గత 22 ఏండ్లుగా నివాసం ఉటున్న పేదల ఇండ్లను బుల్డోజర్‌తో కూల్చడం మన సంస్కృతి కాదని, ఈ మధ్యలో ఉత్తర ప్రదేశ్‌లో వచ్చిన ఈ సంస్కృతి తెలంగాణలో కుదరదని వారు అన్నారు. ఆఘమేఘాల మీద ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సెలవు రోజున మిట్ట మధ్యాహ్నం ఈళ్లత కూల్చవల్సిన అవసరం ఏముందని వారు ప్రశ్నించారు. ఇక్కడ ఒక వర్గం వారి ఇండ్లను మాత్రమే టార్గెట్ చేసి కూల్చడం అనుమానాలకు తావు వస్తుందని వారు అన్నారు. ముస్లింల వద్ద ఈ భూములకు సంబంధించిన అన్ని పత్రాలు గత 20 సంవత్సరాల నుండి ఉన్నాయని, అదేవిధంగా ఆన్‌లైన్‌లో మున్సిపల్ నెంబర్లు కూడా ఉన్నాయని అన్నారు. రేకుర్తి



గ్రామపంచాయతీగా ఉన్నప్పుడే ఇండ్లను నిర్మించుకున్నారు. కాకపోతే ఇక్కడ సరైన సదుపాయాలు, వసతులు లేక రోడ్లు, కరెంటు, త్రాగునీరు లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉండి ప్రస్తుతం ఇక్కడ కొందరు మాత్రమే నివసిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెంబర్ 58, 59 ప్రకారం ప్రభుత్వ భూముల్లో ఇండ్లను కట్టుకుంటే క్రమబద్దీకరిస్తామని పేదలకు డబుల్ బెడ్ రూంలు కట్టిస్తామని చెబుతుంటే ఈ విధంగా కాల్చడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఎతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్, పొన్నం అనీల్ గౌడ్, పెండ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వంద స్థానాల్లో గెలవాలన్న సిఎం కేసీఆర్ ఆకాంక్ష నెరవేరాలి

- శ్రీవారిని వేడుకున్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వంద స్థానాల్లో గెలవాలన్న సిఎం కెసిఆర్ ఆకాంక్ష నెరవేరాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని కోలేటి దామోదర్ దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేదపండితుల ఆశీర్వచనం పలుకగా, టిటిడి అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మార్పు కోసం యుద్ధం చేస్తున్న కెసిఆర్‌కు మరింత మనో ధైర్యాన్ని, శక్తిని కలిగించమని శ్రీవారిని ప్రార్థించామని దామోదర్ తెలిపారు. జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ బలీయమైన శక్తిగా మార్పి ఘన విజయం సాధించాన్న కెసిఆర్ ఆశయాలు, కలలు నిజం కావాలని కూడా శ్రీవారిని కోరుకున్నామని అన్నారు. కెసిఆర్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించి, దేశానికి సేవ చేసేందుకు మరింత శక్తి సామర్థ్యాలను కలిగించి, చల్లని దీవెనలను భగవంతుడు అందిస్తారన్న ఆకాంక్ష దామోదర్ వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా రికార్డు సృష్టించడం తథ్యమని ఆయన తెలిపారు.



# సంస్కృతిని పరిరక్షించేది సిలింబం

- వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్

**కరీంనగర్ ప్రభాతవార్త:** సనాతన భారత సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకైనా సిలింబంతో వారసత్వాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ గాజుల శ్యాంప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా సిలింబం అసోసియేషన్ ఆధ్వర్యంలో బొమ్మకల్‌లోని సిటిజన్ కాలనీలో ఏర్పాటు చేసిన జిల్లా ఉచిత వేసవి శిక్షణ శిబిర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. శక్తియుక్తుల మేన వింపులతో కూడిన సిలింబం క్రీడా సాధన వలన శత్రువుల నంఉడి ఆత్మరక్షణ, దృఢ విశ్వాసం పెంపొందిస్తుందని తెలిపారు. పూర్వకాలంలో గ్రామీణ ప్రాంతాలలో కర్ర స్వామిలో ప్రతి ఒక్కరూ ప్రావీణ్యత కలిగి ఉండేవారని అన్నారు. సాంకేతికంగా మార్పులు చెంది. నేడు సిలిబంగా పేరుందినట్లు చెప్పారు. ప్రాచీన కాలంలో మన దేశంలో ప్రసిద్ధి చెందిన ఈ క్రీడా నేడు పాశ్చాత్య దేశాలలో ప్రతి బాల బాలికలు రాణిస్తున్నారని అన్నారు. సెల్ ఫోన్లకే అంకితం కాకుండా శారీరక, ఆత్మ పరిరక్షణకు ఉపయోగపడే సిలింబంలో మెలకువలు నేర్చుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ పురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిలింబం అభివృద్ధికై తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. చారిత్రక




ప్రాశస్త్యం కలిగిన కరీంనగర్ జిల్లాలో నూతనంగా సిలింబం క్రీడను ప్రవేశపెట్టినట్లు క్రీడాకారులను రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించుటకై రాష్ట్ర సిలింబం అసోసియేషన్ సహకారంతో కృషి చేయనున్నట్లు సిలబన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సిద్ధారెడ్డి, సయ్యద్ ఆరిఫ్‌లు అన్నారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్క్స్ ఎఫ్ బోర్డ్ మెంబర్ సిరాజుద్దీన్, వార్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.